ప్రజాశక్తి
మంగళవారం 23 ఏప్రిల్ 2024 1
అనంతపురం శ్రీ సత్యసాయి

అనంతపురం జిల్లాలో 598 మార్కులు సాధించిన విద్యార్థిని ప్రణతి

శ్రీ సత్యసాయి జిల్లాలో 596 మార్కులు సాధించిన విద్యార్థి యువ కిశోర్‌రెడ్డి

పది ఫలితాల్లో...

జిల్లాల స్థానం దిగువనే..!

◆ అనంత 24, శ్రీసత్యసాయి 20వ స్థానం

◆ గతేడాదితో పోలిస్తే ఫలితాల్లో మెరుగుదల

◆ ఈ సారీ బాలికలదే పైచేయి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

పది పరీక్ష ఫలితాల్లో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా విద్యార్థులు గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించారు. అయితే జిల్లాల పరంగా ఫలితాలను చూస్తే రెండు జిల్లాలు దిగువ స్థానంలో నిలిచాయి. అనంతపురం జిల్లాలో మొత్తం 30,893 మంది పరీక్షలు రాయగా 25,003 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఇందులో బాలురు 12,237 మంది, బాలికలు 12,766 ఉత్తీర్ణత సాధించారు. 80.93 శాతం ఉత్తీర్ణతతో జిల్లా 24వ స్థానంలో నిలిచింది. సత్యసాయి జిల్లాలో 21,809 మంది పరీక్షలు రాయగా 18,419 మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలురు 11,383 మందికిగాను 9206, బాలికలు 10,426కు గాను 9213 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 84.46 ఉత్తీర్ణత శాతంతో 20వ స్థానంలో ఈ జిల్లా నిలిచింది.

గతం కంటే మెరుగదల

రెండు జిల్లాల ఫలితాలను చూసే మిగతా 3లో

4 వ రోజు

నామినేషన్ల జోరు..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పర్వం జోరందుకుంది. ఉమ్మడి జిల్లాలో నాలుగో రోజు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి. అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురం పార్లమెంటు స్థానాలకు 12 నామినేషన్లు దాఖలవగా, 14 అసెంబ్లీ స్థానాలకు 50 నామినేషన్లు ఈ ఒక్క రోజే దాఖలయ్యాయి.

అనంతపురం జిల్లాలో 56 మంది అభ్యర్థులు నామినేషన్

అనంతపురం జిల్లాలో చూసినప్పుడు అనంతపురం పార్లమెంటుకు ఇప్పటి వరకు పది మంది నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం ఒక్క రోజే ఏడు నామినేషన్లు దాఖలయ్యాయి. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు ఇప్పటి వరకు 65 నామినేషన్లు దాఖలు చేయగా 56 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. సోమవారం ఒక్క రోజే 30 నామినేషన్లు పడ్డాయి. ఇప్పటి వరకు దాఖలైన నామినేసన్లలో చూసినప్పుడు తాడిపత్రిలో అత్యధికంగా 11 మంది నామినేషన్లు వేశారు. ఆ తరువాత రాప్తాడులో తొమ్మిది నామినేషన్లు పడ్డాయి. శింగనమల, అనంతపురం అర్బన్‌లో ఎనిమిది మంది

అనంతపురం టిడిపి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న అంబికా లక్ష్మీనారాయణ

◆ పార్లమెంటు స్థానాలకు 12

◆ అసెంబ్లీ స్థానాలకు 50

◆ మడకశిర టిడిపికి తప్పని రెబల్ బెడద

నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు. సోమవారం రోజు అనంతపురం, ఉరవకొండల్లో వైసిపి అభ్యర్థులు అనంత వెంకటరామిరెడ్డి, వై.విశ్వేశ్వరరెడ్డిలు అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేశారు.

సత్యసాయిలో 20 నామినేషన్లు

సత్యసాయి జిల్లాలో హిందూపురం పార్లమెంటుకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. మడకశిర నియోజకవర్గానికి సంబంధించి సోమవారం నాడు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదు నామినేషన్లు, పెనుకొండలో ఒక నామినేష, పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి, కదిరి అసెంబ్లి నియోజకవర్గానికి ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి.

మడకశిర టిడిపి రెబల్‌గా సునీల్ కుమార్

మడకశిర టిడిపి అభ్యర్థిని మార్పు చేసిన విషయం తెలిసిందే. సునీల్‌కుమార్ స్థానంలో ఎంఎస్.రాజుకు టిక్కెట్టును అధిష్టానం ఇచ్చింది. దీంతో సునీల్‌కుమార్ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ఎంఎస్.రాజు పరిచయ కార్యక్రమానికి టిడిపి హిందూపురం అభ్యర్థి బికె.పార్థసారథి వెళ్లిన సమయంలో ఆయన వాహనంపైనా దాడి చేశారు. ఇదే సమయంలో ఎంఎస్.రాజు సోమవారం నాడు టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. పోటీగా సునీల్‌కుమార్ కూడా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. టిడిపికి ఈ నియోజకవర్గంలో రెబల్ బెడద తప్పేలా లేదు.

అనంతపురం అర్బన్ వైసిపి అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి నామినేషన్ సందర్భంగా అనంతలో వైసిపి శ్రేణుల ర్యాలీ

అనంత, ఎన్నికల మస్కట్ ఆవిష్కరణ

వేరుశనగ విత్తనం ఆకృతితో తయారీ

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్

మస్కట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో ఎన్నికల మస్కట్‌ను రూపొందించిన మొట్టమొదటి జిల్లాగా అనంత జిల్లా నిలిచింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అనంత, ఎన్నికల మస్కట్‌ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనంత, ఎన్నికల మస్కట్ రూపకల్పనలో జిల్లా ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, కళాకారులు మొత్తం 62 మంది మస్కట్ రూపకల్పనలో పాల్గొన్నారని తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలకు చెందిన గూడూరు ప్రశాంత్ కుమార్ రూపొందించిన అనంత, ఎన్నికల మస్కట్‌ను జిల్లా స్థాయి మూల్యాంకన కమిటీ ద్వారా ఎంపిక చేశామన్నారు. అనంత, ఎన్నికల మస్కట్‌ను రూపొందించిన ప్రశాంత్ కుమార్‌కు రూ.5వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేశామన్నారు. వేరుశనగ విత్తనం ఆకతిలో అనంత, ఎన్నికల మస్కట్ రూపొందించడం ప్రత్యేకత అన్నారు. ఎన్నికల మస్కట్ రూపకల్పనను చేయడంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రత్యేక చొరవ తీసుకున్నా రన్నారు. మస్కట్ రూపకల్పనలో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

వైసిపికి కురుబ కార్పొరేషన్ చైర్మన్ రాజీనామా

◆ కురుబలకు న్యాయం చేయలేకపోయా..

◆ ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డా..

◆ ఎమ్మెల్యే కేతిరెడ్డి బీసీల ద్రోహి ◆ కోటి సూర్యప్రకాష్‌బాబు

ప్రజాశక్తి-బత్తలపల్లి

ధర్మవరం వైసిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన భార్య బత్తలపల్లి జెడ్పీటీసీ కోటి సుధతో కలిసి రాజీనామా చేస్తున్నట్లు తెలియజేశారు. సోమవారం బత్తలపల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. వైఎస్ కుటుంబం, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి కుటుంబంపై అభిమానంతోనే ఇన్నాళ్లు పార్టీలో కొనసాగినానని తెలియజేశారు. అయితే ఐదేళ్ల అధికారంలో ఉన్నా ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి వల్ల వగూరినది ఏమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తులు అమ్ముకుని పార్టీ కోసం పని చేశామని చెప్పారు. తాను ఎంపీపీగా ఉన్న సమయంలో స్వయానా జగన్‌మోహ మిగతా 3లో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు దంపతులు

26 లోపు పోస్టల్ బ్యాలెట్

దరఖాస్తుకు అవకాశం

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

అరుణ్‌బాబు

పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల సమర్పణకు ఈనెల 26 వరకు గడువు ఉందని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఉద్యోగులు ఎక్కడ ఉన్నా తాము పనిచేసే చోట నుంచే ఫారం-12 సమర్పించేలా ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులు పనిచేసే చోటు నుంచే స్పెషలికేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించవచ్చున్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పిఒలు, ఏపీవోలు, ఫారం 12ను శిక్షణ సమయంలోనే తీసుకోవచ్చు అన్నారు. విధుల్లో పాల్గొనే వీడియో గ్రాఫర్లు, డ్రైవర్లు, ఇతర సిబ్బంది ఫారం 12ను ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి సమర్పించా లన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వర్తించే అత్యవసర సేవలు అందించే 33 శాఖలకు సంబంధించిన అధికారులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

నామినేషన్ పత్రాలు అందిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

అమిలినేని సురేంద్రబాబు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సోమవారం నాడు ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. ఆర్వో రాణి సుష్మితకు కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఆమోదం పొందని వాలంటీర్ల రాజీనామాలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నార్పల

ఎన్నికల నియమావళిని అనుసరించి ఆర్ఒ ఆమోదం పొందిన తర్వాతే గ్రామ వాలంటీర్ల రాజీనామాలు ఆమోదం పొందుతాయని ఎంపీడీవో రాముడు తెలిపారు. మండలంలో ప్రస్తుతం రాజీనామా చేసిన గ్రామ వాలంటీర్లు అందరికీ రాజీనామాలు ఆమోదించే వరకు ఎన్నికల నిబంధనలు వర్తిస్తాయని తెలియజేశారు. వారంతా ఎన్నికల నియమ నిబంధనల మేరకే నడుచుకోవాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇద్దరు కాంట్రాక్ట్ ఉద్యోగులు వాలంటీర్, ఎండియు ఆపరేటర్ తొలగింపు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన ఇద్దరు కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఒక గ్రామ సచివాలయ వాలంటీర్‌లను జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ సస్పెండ్ చేశారు. సోమవారం సంబంధిత ఉద్యోగుల వివరాలను ఆయన వెల్లడించారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దపొలమడ గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ కె.మోహన్‌రెడ్డి, ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూర్ మండలం పిసి.ప్యాపిలి తండా సీనియర్ మేట్ మంగ్యా నాయక్‌ను విధుల నుంచి తొలగించారు. ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్ గ్రామ సచివాల వాలంటీర్ జింక గోపాల్, శింగనమల మండలం, సోదనపల్లి గ్రామం ఎండియు ఆపరేటర్ చిక్కాల మల్లికార్జునలను జిల్లా ఎన్నికల అధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

డిగ్రీ హాల్ టికెట్లు ఇవ్వకుండా వేధింపులు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్‌లు ఇవ్వకుండా వేధిస్తున్న డిగ్రీ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుంచి డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్స్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా దీవెనలను విడుదల చేయకుండా విద్యార్థులు కళాశాల ఫీజులను ఏ రకంగా కడతారని తెలిపారు. కావున పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలో కళాశాల ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్నారని, అలాంటి కళాశాల యాజమాన్యంపై ఎస్‌కెయు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాల ఫీజులకు సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టిన ప్రతి విద్యార్థికి హాల్ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హాల్ టికెట్లు ఇవ్వని కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, అనంతపురం నగర అధ్యక్ష కార్యదర్శులు శివ, భీమేష్, నాయకులు విజయ్, రాజేష్ పాల్గొన్నారు.

ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా

◆ ఉరవకొండలో వైసిపి జెండాను ఎగురవేద్దాం ◆ పార్ట్‌టైం ఎమ్మెల్యే కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి

◆ నామినేషన్ బహిరంగ సభలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జి ప్రణయ్ రెడ్డి

నామినేషన్ కార్యక్రమానికి హాజరైన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి-ఉరవకొండ

వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఆదరిస్తే ఉరవకొండను మరింత అభివృద్ధి చేస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి తెలియజేశారు. ఉరవకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా విశ్వేశ్వరరెడ్డి సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దఎత్తున వైసిపి శ్రేణులు హాజరయ్యారు. రోడ్ సందర్భంగా ప్రధాన రహదారులన్నీ జనంతో కిక్కిరిశాయి. ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఆయన తనయుడు రాయలసీమ జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి ప్రణయ్‌రెడ్డిలు అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జేసీ కేతన్‌గార్గ్‌కు నామినేషన్ పత్రాలను విశ్వేశ్వరరెడ్డి అందజేశారు. అనంతరం కవితా హోటల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి విశ్వ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో ఉరవకొండ నియోజకవర్గాన్ని అనిన విధాలా అభివృద్ధి చేశామన్నారు. రూ.2,500 కోట్లతో సంక్షేమ పథకాలు, మరో వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. 20 ఏళ్ల పాటు ఎమ్మెల్యే, నాలుగేళ్లు ఎమ్మెల్సీగా పనిచేసిన కేశవ్ ఉరవకొండ నియోజకవర్గ సమస్యలు గురించి ఒక్కరోజు పట్టించుకోలేదన్నారు. కేశవ్ కేవలం ప్రజలను మభ్యపెట్టడం, రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లతో గెలిచే ప్రయత్నం చేశాడన్నారు. ఆయన గెలిచిన తర్వాత హైదరాబాద్, విజయవాడకే పరిమితం అయ్యారని విమర్శించారు. ఈసారి ఎన్నికల్లో పార్ట్‌టైం ఎమ్మెల్యే కేశవ్‌కు గట్టిగా బుద్ధి చెప్పేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ఐదేళ్లలో వైఎస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలందరికీ మేలు చేకూరిందన్నారు. ఉదిరిపికొండ పైపులైన్ పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని ఎన్నికలు అయిన వెంటనే పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాయలసీమ జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జి ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ కేశవ్‌కు ఇవే చివరి ఎన్నికలన్నారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి విశ్వేశ్వరరెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ, రజక కార్పొరేషన్ ఛైర్మెన్లు హరీష్‌యాదవ్, మీసాల రంగన్న, ఆర్టీసీ రీజనల్ ఛైర్‌పర్సన్ మాల్యంతం మంజుల, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీంఅహ్మద్‌తో పాటు నియోజకవర్గం వైసిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న విశ్వేశ్వరెడ్డి

'పురం' వైసీపీకి షాక్

రెబల్ అభ్యర్థిగా సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం వైసిపికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇటీవల చిలమత్తూరు జెడ్ పి టిసి పార్టీ వీడి టిడిపిలో చేరడంతో పాటు సీనియర్ నాయకులు నాగరాజు తన మద్దతుదారులతో కలిసి బాలయ్య సమక్షంలో టిడిపిలో చేరారు. తాజాగా సోమవారం వైసిపి సీనియర్ నాయకులు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి వైసిపి రెబల్ అభ్యర్థిగా దాదాపు 2వేల మంది మద్దతుదారులతో భారీ ర్యాలీగా వచ్చి తన నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతు వైసిపి బలోపేతం కోసం పార్టీ ఆవిర్భావం నుంచి కష్ట పడి పని చేశానన్నారు. అయితే తనకు కాదని, ఇతర సీనియర్ నాయకులను కాదని పార్టీ కోసం ఏ మాత్రం పని చేయని వారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. పార్టీ తనకు బీఫామ్ కేటాయించని పక్షంలో రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంటానన్నారు. స్థానికేతరులు హిందూపురంలో నాయకులుగా ఉండడం వల్ల జిల్లా కేంద్రాన్ని, మెడికల్ కాలేజీని కోల్పోవడం జరిగిందన్నారు. ఈ 2024 ఎన్నికలలో స్థానికుడైన తనను హిందూపురం ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదిస్తే కోల్పోయిన జిల్లా కేంద్రంతో పాటు మెడికల్ కళాశాలను తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వెంకటేష్ రెడ్డి మద్దతుదారులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వినోద్ కుమార్

నోడల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సాధారణ ఎన్నికలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలని అనంతపురం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల సన్నద్ధత, పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై నోడల్ అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిఎఫ్ఒ వినీత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సరైన సన్నద్ధత ఉండాలని, అధికారులంతా ఎన్నికలను చక్కగా నిర్వహిస్తామనే నమ్మకంతో, వారికి అప్పగించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో పని చేయాలన్నారు. ఏవైనా ఫిర్యాదులకు సంబంధించి చర్యలు తీసుకోవాలని చెప్పిన గంటలోపు పని పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల కనీస సౌకర్యాలను కల్పించాలని, చేయాల్సిన పనులను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు లిఖితపూర్వకంగా అడిగితే వారికి కావాల్సిన డేటా ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పనులను పూర్తిచేసి ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే అత్యవసర సేవలు అందించే 33 శాఖలకు సంబంధించిన అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, నోడల్ అధికారులు ప్రభాకర్ రావు, సురేంద్ర, ఓబుల్ రెడ్డి, వీర్రాజు, మధుసూదన్, అప్పాజీ, రఘునాథరెడ్డి, ఉమామహేశ్వరమ్మ, నాగరాజారావు, భాస్కర్, పి.గురుస్వామిశెట్టి, డా॥ఈబి.దేవి, రసూల్, చౌదరి, కుష్బు కొఠారి, నరసింహారావు, ఎస్డీసీ ఆనంద్, సిపిఒ అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రచారం చేస్తున్న దగ్గుపాటి వెంకటప్రసాద్

సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అనంతపురం అర్బన్ నియోకవర్గం ఎన్డీఏ కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సోమవారం అనంతపురం అర్బన్ పరిధిలోని 50 డివిజన్‌లు, 4 గ్రామ పంచాయతీల పరిధిలో టిడిపి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఆయన సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కూటమి మహిళా నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఆమె రుద్రంపేట పంచాయతీలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళల మధ్య ఆమె ప్రచారం సాగింది. మదర్ థెరిసా కాలనీ , వికలాంగుల కాలనీ, అజయ్ ఘోష కాలనీ, మోత్రోదయ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి -జనసేన- తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎన్నికల పరిశీలకులు రమణారెడ్డితో కలిసి 7వ డివిజన్‌లోని నీరుగంటి వీధి, 27, 28 డివిజన్‌లలోని అశోక్ నగర్ ఆయన విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, 7వ డివిజన్ నాయకులు నగర అద్యక్షుడు మారుతీ కుమార్ గౌడ్, యూనిట్ ఇన్‌చార్జి గౌసియా, వసుంధర, వెంకటస్వామి, నాగరాజు, నారాయణస్వామి, శివశంకర్, 27, 28వ డివిజన్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ సరిపూటి రమణ, యూనిట్ ఇన్చార్జులు సరుపూటి శ్రీకాంత్, రామంజి, టిడిపి నాయకులు నారాయణస్వామి యాదవ్, పూల భాష, పరమేష్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 26 డివిజన్‌లో మార్కెట్ దిల్లు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. నవోదయ కాలనీలో పలు కుటుంబాలు టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : కేశవ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం అని ఉరవకొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ తెలిపారు. సోమవారం నాడు విడపనకల్లు మండలం పొలికి, పెంచలపాడు, ఎన్.తిమ్మాపురం, గడేకల్లు, కడదర బెంచి, డోనేకల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలు గురించి తెలియజేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి తోనే అభివద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం,బిజెపి జనసేన పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్

కేశవ్ కుమారుల ప్రచారం

ఉరవకొండ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు మద్దతుగా ఆయన కుమారులు విజయసింహ, విక్రమ్‌సింహా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. బెలుగుప్పలో సోమవారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ నియోజక వర్గం టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

27 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-పుట్లూరు

మండల పరిధిలోని చాలవేముల గ్రామంలో అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చలవేముల గ్రామనికి చెందిన శంకర్ రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని నుంచి 27 కర్నాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

గుంతకల్లు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గుమ్మనూరు జయరాం

అట్టహాసంగా గుమ్మనూరు జయరాం నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-గుంతకల్లు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఉమ్మడి టిడిపి అభ్యర్థి గుమ్మునూరు జయరాం సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. గుంతకల్లు పట్టణంలోని బీరప్ప కూడలి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ అట్టహాసంగా భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ అధిష్ఠానం అందించిన బీఫారంతో పాటు తన మొదటి సెట్టు నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసులురెడ్డికి అందజేరు. అంతకు ముందు స్థానిక మస్తాన్‌వలి స్వామి దర్గాలో పూజలు చేశారు. అక్కడి నుంచి అశేష జనవాహిని మధ్య ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ కుమార్, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందుతో పాటు గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

సార్వత్రిక ఎన్నికల దష్ట్యా గ్రామాల్లో సమస్యలు సష్టిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ డి.శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం నాడు కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని ముద్దు నాయన పల్లి, ఈస్ట్ కోడిపల్లి, గొల్ల బోరంపల్లి, పాలవాయి తదితర గ్రామాల్లో పోలీసులు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్నికల నియమావళిపై వివరించారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగరాజు, చంద్రశేఖర్, హరినాథ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువనేత ప్రణయ్ రెడ్డికి పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వజ్రకరూరు

వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు వైసిపి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి నాయకులు, అభిమానుల మధ్య ఉరవకొండలోని వారి నివాసంలో ప్రణయ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసిపి అభిమానుల నడుమ కేక్‌ను కట్ చేశారు. విశ్వేశ్వరరెడ్డి తనయుడికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన వైసిపి అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పుట్టపర్తి మండలంలో బాలికలదే హవా

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో బాలికల హవా కొనసాగినట్లు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో 91 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 85 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ముసరత్ అనే విద్యార్థి 592 మార్కులతో మొదటి స్థానం, జశ్విత 584 రెండవ స్థానం, లహరి 572 మూడవ స్థానంలో ఉన్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థులకు గాను 69 మంది ఉత్తీర్ణులు అయ్యారు. పి.అతుఫా 565 మార్కులు ప్రథమ స్థానం వచ్చినట్లు తెలిపారు. ప్రయివేటు పాఠశాలలకు సంబంధించి శ్రీ సాయి విద్యానికేతన్‌లో 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 58 మంది ఉత్తీర్ణత సాధించారు. సి.భవ్య శ్రీ 573 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయురాలు సాయి గీత రెడ్డి తెలిపారు. వాసవి ప్రయివేటు పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14 మంది ఉత్తీర్ణులు అయ్యారు. శ్రీలక్ష్మి 570 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది.

మొదటి పేజి తరువాయి

జిల్లాల స్థానం దిగువనే..!

గతేడాది కంటే ఈ సారి మెరుగ్గానే వచ్చాయి. అనంతపురం జిల్లాలో గతేడాది 66.25శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈఏడాది 80.93శాతంకు పెరిగింది. శ్రీ సత్యసాయి జిల్లాలో గతేడాది 61.81 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. ఈ ఏడాది 84.46కు ఉత్తీర్ణత శాతం పెరిగింది.

వైసిపికి కురుబ కార్పొరేషన్ చైర్మన్ రాజీనామా

రెడ్డి పిలిపించి హిందూపురం ఎంపీ అభ్యర్థిగా తనను ప్రకటిస్తానని తెలియజేశారన్నారు. ఆ మాటలు నమ్మి పార్టీ కోసం డబ్బులు ఖర్చు చేశానన్నారు. 2019లో ఎంపీ టికెట్‌ను తనకు కాదని ఇతరులకు ఇచ్చారన్నారు. ఆ తర్వాత తాను అడగకపోయినా కురుబ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారన్నారు. నిధులు లేని ఈ కార్పొరేషన్ వల్ల తాను కురుబలకు ఎలాంటి న్యాయం చేకూర్చలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. 2019, 2024 ఎన్నికలలో ఎంపీ టికెట్ ఇస్తారని ఆశించానని అయితే సర్వేల పేరుతో తనకు మోసం చేశారన్నారు. ఏ సర్వే ప్రాతిపదికన బోయ శాంతమ్మకు టికెట్ ఇచ్చారో వైసిపి కార్యకర్తలకు వైఎస్ జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఇక ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి బీసీల ద్రోహి అన్నారు. ఆయన చుట్టూ ఉన్న ఆయన సామాజిక వర్గానికి చెందిన వారు బాగుపడ్డారు తప్పా ఇతరులకు ఏ న్యాయం జరగలేదన్నారు. ఇంతవరకు కేతిరెడ్డితో సహాయం పొందింది ఏమీ లేదన్నారు. వీటిన్నింటిపై విసుగు చెంది పార్టీకి రాజీనామా చేశానన్నారు. వచ్చే ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి బీసీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తున్న సత్యకుమార్ యాదవ్ గెలుపుకోసం తాను పని చేస్తానని తెలియజేశారు. తనతో పాటు ఎంపీటీసీ కోటి నరేష్ కుమార్, ఉప సర్పంచి కోటి గోపీనాథ్‌లు కూడా పార్టీకి రాజీనామా చేసినట్లు తెలియజేశారు.

In The Court of The Addl. Junior Civil Judge, Dharmavaramu

O.S.No:126/2021

Between:
Nettem Pedda Varadappa and others ...**Plaintiffs**
And
Sake Vetti Macherlappa @ Madiga Macherlappa and others ...**Defendants**

Notice to Defendant No:8

D8: Vetti Lakshmanna S/o Vetti Peddanna @ Chinna Peddanna R/at S.C.Colony Kanaganipalli Village & Mandal,

పై నెంబరు కేసులో 8వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 03/05/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

BODANAPATI LAKSHMINARAYANA,
Advocate, Anantapuramu.
Cell:9440289897

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), కదిరి

O.S.NO:132/2023

Between:
మాలే సుకుమార్ రెడ్డి ...వాది
మరియు
తానా శ్రీనివాసులు ...ప్రతివాది

ప్రతివాది తానా శ్రీనివాసులు హాజరు కొరకు

తానా శ్రీనివాసులు S/o T. వెంకటరమణ, Residing at ఎన్.రెడ్డివారిపల్లి గ్రామము, ఎన్.పి.కుంట మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. అయిన నీకు ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా పైన కనబరచిన వాది అనగా మాలే సుకుమార్ రెడ్డి నీ నుండి ప్రాంసరి నోటు అప్పు రాబట్టుటకు పై కోర్టులో పై దావాను దాఖలా చేసినాడు. కావున పై దావాలో నీ హాజరు కొరకు పై కోర్టు వారు 01/05/2024 వ తేదిన వాయిదా వేసినారు. సదరు తేదిన నీవు స్వయానా గానీ నీ ఉత్తర్వులు పొందిన వకీలు ద్వారా గాని హాజరై ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను.అట్లు తెలపని పక్షంలో పై కోర్టు వారు నీ పరోక్షములో తీర్మానించెదరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:01/05/2024
స్థలం:కదిరి

నాగేళ్ళ సత్యనారాయణ గుప్త, బి.యస్సీ., బి.యల్,
వాదితరుపున వకీలు, కదిరి.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PUTTAPARTHI

O.S. 158/2022

Between:
C.Nagabhushanam ...వాది
And
S.Charitha
S.Reddy ...ప్రతివాది

Sammons To The Respondents No:1&2

To
1.S.Charitha D/o Late S.Prasad
2.S.Reddy S/o Late S.Prasad
All are Residings of Old D.No:1-139 bypass Road Kadiri at Present Residings of D.No:3-50 and 3-51 Hindupuramu Main Road Prathama Chikista Kendram, Gouram Street Kadiri Town and Post, Sri Sathya Sai District.

పై వాది మీపై దావాలోని నగదు మొత్తమును రాబట్టుకొనుటకు పై దావాను కోర్టులో వేసినారు. పై దావాలో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు మరియు O.S. 158/2022 తో పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేసినారు. కావున పై దావా తేది 26/04/2024వ తేదిన వాయిదా ఉన్నది. కావున మీరు సదరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట దావా మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

చల్లా రాజగోపాలు, B.A., L.L.B,
చల్లా బిందు, M.Com., L.L.B,
న్యాయవాదులు, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా.
సెల్:6302132199,9440964058

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, కదిరి

O.S.NO:221/2023

Between:
K.జయరాములు S/o K.లక్ష్మన్న, D.NO.6-38-A, బలిజపేట, తలుపుల గ్రామం మరియు మండలం శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
దేరంగుల సరస్వతి D/o D. శంకర W/o బత్తల వెంకటరమణ, గొల్లపల్లి (గ్రామం) కటారుపల్లి (పోస్టు) గాండ్లపెంట మండలం Now R/at D.No 3-915 1వ క్రాస్ అనంత గ్రామీణ బ్యాంకు దగ్గర తపోవనం అనంతపురం అనంతపురం జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

పై దావాలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 2-5-2024 వ తేదీన వాయిదా వేసినారు. కావున మీరు 2-5-2024వ తేదీన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయముగా గాని లేక మీ వకీలు ద్వారా కాని పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అట్లు హాజరు కాని పక్షమలో పై దావానా మీ పరోక్షమన తీర్మానము చేయుదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:2/05/2024
స్థలం:కదిరి

K.వరప్రసాద్, M.A.B.L
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కదిరి

O.S.NO163/2020

కుప్పనగారి రెడ్డి శ్వేతా W/o M. నరసింహా రెడ్డి D/o K. లోకనాథ రెడ్డి, R/at D.No. 1/43 దిగువపల్లి H/o డబూరువారిపల్లె, ఓబులదేవరచెరువు మండలం శ్రీ సత్య సాయి జిల్లా. ...**Plaintiff**
మరియు
కుప్పనగారి లోకనాథ రెడ్డి మరియు ఇతరులు
D7: P.ఫర్హాద్ బాషా S/o మాబు సాబ్ R/at D.No. 4-5-6, గోరంట్ల గ్రామము మరియు మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.
D8: కమ్మల నాగరాజు S/o ఓబులేసప్ప, R/at D.No. 2/582, గోరంట్ల గ్రామము మరియు మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.
D9: K. వెంకటరమణమ్మ W/o సూర్యనారాయణ రెడ్డి, R/at D.No. 11/33, కమ్మవారిపల్లె, O.D.చెరువు మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.
D12: కనగాల శారదమ్మ W/o లేట్ రామకృష్ణ రెడ్డి, R/at D.No. 12/62, దిగువపల్లి, H/o డబూరువారిపల్లె, కురుమాల (పోస్ట్), O.D.చెరువు మండలం, శ్రీ సత్య సాయి జిల్లా.
D15: K.భార్గవి W/o రవీంద్ర రెడ్డి D/o కనగాల రామకృష్ణ రెడ్డి, R/at ఎర్రచెరువపల్లి, నల్లమాడ మండలం, శ్రీ సత్య సాయి జిల్లా. .....**Defendants**

పై దావా లోని D7, D8, D9, D12, మరియు D15 ప్రతివాదులుకి దావా సమన్లు

పై దావాలోని వాది (కుప్పనగారి రెడ్డి శ్వేతా) D7, D8, D9, D12, మరియు D15 ప్రతివాదులు అయినా మీ పైన మరియు ఇతరులపై భాగపరిష్కారపు దావాను పై కోర్ట్ లో వేసి ఉన్నారు. పై దావాను ఘనమైన కోర్ట్ వారు 9-5-2024 తేదీన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున మీరు 9-5-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకి స్వయముగా కానీ లేదా మీ వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్ట్ వారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:09/05/2024
స్థలం: కదిరి

G.గురులింగస్వామి,B.A.B.L,
వాదితరుపు వకీలు, కదిరి.

In the court of the Principal Districs Judge ANANTAPURAMU.

G.W.O.P. 24/2024

Between:
Adinarayana S/o late Linganna, Aged 42 years R/of D.No 1-32 Devulacheruvu, Gorantla mandal, Sri Satya Sai (Dist)
AND
To whoom So Ever it may concern.

ఇందుములముగా యావనమ్మందికి తెలియచేయడం ఏమనగా పై తెలిపిన కోర్టు నందు దాఖలు చేసిన G.W.O.P. 24/2024 కేసులో అర్జీదారుడు/పిటిషనర్ మేరకు పిటిషనర్ మైనరు కుమార్తె కొండంపల్లి గీత పేరు మీద క్రింద తెలిపిన షెడ్యులు దాఖలు ఆస్తిని కొనుగోలు చేసినారు. సదరి ఆస్తిని మైనరు చదువులు ఇతర ఖర్చుల కొరకు మైనరు ఆస్తిని అమ్ముటకు పిటిషనర్ దాఖలు చేసినారు. సదరి విషయమై ఎవరికైన అభ్యంతరాలు ఉన్న యెడల పై తెల్పిన కోర్టునందు 2-05-2024 ఉదయం 10:30 గం॥లకు స్వయముగా గాని వకీలు ద్వారా హాజరై వారి ఆక్షేపణలు తెలుపుగలరు. ఎలాంటి అభ్యంతరములు తెలపని యెడల పీటిషనర్ దాఖలు చేసిన అర్జీ మేరకు కోర్టు వారు తీర్మానింతురు అని తెలపుడమైంది.

Property Situated within Sri Satya Sai Dist and RD and SRD of chilamathur Within Devulacheruvu polam within Vadigepalli panchayat-Gorantla Mandal
Govt Dry Sy-2-8. AC 2.57 cent Out of it in AC 1:00 Out of it in AC 0.50

Bounded By:
East : Property in Same Sy.No.Belongs to Vendors
West : Property Belong to Adinaryana
North : Property Belong to G.Ramanjineyulu
South : Property Belong to Preethi

P.V.Sreenivas Reddy
M.Sudhakar
Advocates, Hindupur

ఎంపిడిఒకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న వాలంటీర్లు

ఐదుగురు వాలంటీర్లు రాజీనామా

గుత్తి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పలువురు వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు, పూలకుంట గ్రామానికి చెందిన ఇద్దరు, ఈశ్వరపల్లికి చెందిన ఓ వాలంటీర్ రాజీనామా చేశారు. ఈమేరకు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసులుకు రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం ఎంపిపి గాండ్లపాటి విశాలాక్షిని మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు తాగునీటి సౌకర్యం

గుత్తి : పట్టణంలోని ఏపీ ఆదర్శ పాఠశాల, కళాశాలలో దాత సహకారంతో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. పాఠశాల, కళాశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ 666 మంది విద్యను అభ్యసించుకున్నారు. అయితే అక్కడ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గమనించిన దాత, కమ్మ సేవా సంఘం అధ్యక్షుడు బోర్ వెల్ నాగరాజు మూడు నెలల క్రితం పాఠశాల, కళాశాలలో 500 లీటర్ల సామర్థ్యం ఉన్న తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ ను కొనుగోలు చేసి ట్యాంకులోకి నింపుతు కొన్ని నెలలుగా విద్యార్థుల దాహార్తి తీర్చుతున్నారు. బోర్ వెల్ నాగరాజు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముగిసిన చెన్నమ్మ ఉత్సవాలు

పెద్దవడుగూరు : మండలంలోని రావులుడికిలో ఐదురోజులపాటు జరిగిన చెన్నమ్మ తిరుణాల ఉత్సవాలు సోమవారం ముగిశాయి. చివరి రోజు ఆలయం ముందు భాగంలో పొంగుపాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. పాలు ఏవైపు పొంగుతాయో ఆ వైపున పంటలు సంమృద్ధిగా పండుతాయని భక్తుల నమ్మకం. చెన్నమ్మకు పూజల అనంతరం ఎద్దులతో సుడిబండి రథాన్ని లాగించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ రోషన్, ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాయివిజ్ఞాన్ పాఠశాల హవా

కె.సుదీక్షిత 583

కె.సి.హర్షవర్ధన్ 582

గగన్ 580

అనంతపురం : నగరంలోని 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థి కె.సుదీక్షిత 583 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రధానోపాధ్యాయులు లావణ్యారామ్ ఎలిపారు. తమ పాఠశాలలో 98.07 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కె.సి.హర్షవర్ధన్ 582, గగన్ 580, మనోజ్‌రెడ్డి 573, జయసారథి 572, వంశీకృష్ణ 563, దీప్తి 554, నందిని 551, అభిలాష్ 537, గౌసియా 537 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు. 500కుపైగా 19 మంది, 400పైన 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మిఠాయిలు పంచి అభినందించారు.

విజయ కేతనం చూపుతున్న సాయివిజ్ఞాన్ విద్యార్థులు

ఎన్ని జిమ్మిక్కులు చేసినా వైసిపిదే గెలుపు

కేతిరెడ్డి పెద్దారెడ్డి

ప్రజాశక్తి-తాడిపత్రి

ప్రతిపక్షాలు ఎన్ని కూటములు కట్టినా.. ఎంతమంది కలిసి వచ్చిన.. మళ్లీ తాడిపత్రిలో వైసిపి జెండానే ఎగురవేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఆసుపత్రి పాలెంలో పెద్దారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు జగన్‌పై అత్యంత విశ్వాసం, నమ్మకం ప్రకటిస్తున్నారన్నారు. 2014 నుంచి ఐదేళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏం మేలు చేశాడో చెప్పే ధైర్యం ఉందా.. అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలతో అద్భుతమైన పరిపాలన చేశామని, మళ్లీ అధికారంలోకి వస్తే ఆ కమిటీలు తెస్తామని చెప్పగలరా.. అని నిలదీశారు. ఆ దమ్ము లేక సీఎం జగనన్న ఏర్పాటు చేసిన ఉత్తమమైన వాలంటీర్ వ్యవస్థని కొనసాగిస్తామంటున్నారన్నారు. ఇది చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ దిగజారుడు రాజకీయాలన్నారు. ప్రజలకు సంక్షేమం ఏం చేస్తామో చెప్పలేక ముఖ్యమంత్రి జగనన్నపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రతిపక్ష నేతలు ఊరూరా తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి చేయలేకపోయిన చంద్రబాబు పదేపదే డప్పాలు కొట్టుకుంటూ కాలయాపన చేస్తూ ప్రజలను నమ్మించేందుకు యత్నిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అట్టడుగువర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లభిస్తే అదే నిజమైన అభివృద్ధి అన్నారు. కాగా తనకు మరోమారు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లతో మాట్లాడుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

నార్పల మండలంలో 80శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-నార్పల

మండల వ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 625 మంది పరీక్షలకు హాజరుకాగా 502 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. నార్పల ప్రభుత్వ బాలల పాఠశాలలో 67, బాలికల పాఠశాలలో 83, కేసేపల్లి పాఠశాలలో 76, గూగూడు పాఠశాలలో 48, బండ్లపల్లి పాఠశాలలో 77, పప్పూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 69, నార్పల కస్తూర్బా గాంధీ పాఠశాలలో 80, పప్పూరు గురుకుల పాఠశాలలో 100, ఎల్ఎస్ఆర్‌డబ్ల్యు పాఠశాలలో 100, సరస్వతీ విద్యామందిరంలో 81, నేతాజీ పాఠశాలలో 88, మిత్ర పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒలు తెలిపారు.

కాగా మండల కేంద్రంలోని ఎల్ఎస్ఆర్డబ్ల్యూ పాఠశాలలో విద్యనభ్యసించిన మధుప్రియ, మహేశ్వర్‌రెడ్డి, మండల పరిధిలోని బాలయోగి గురుకుల పాఠశాలలో చదువుతున్న కుశ్వంత్‌సాయి 581 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్లు వెంకటలక్ష్మి, శశికళ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఆయా పాఠశాలల సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

ముగిసిన చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సాయినగర్ 2వ క్లాస్‌లో ఉన్న శ్రీవర్ష ఆసుపత్రి వేదికగా నిర్వహించిన అన్-రేటెడ్ క్రీడాకారుల రౌండ్ రాబిన్ టోర్నమెంట్ సోమవారం విజయవంతంగా ముగిసింది. ఏ1 చెస్ అకాడమీ వారు ఆర్గనైజర్‌గా, సుబ్బమ్మ మెమోరియల్ ట్రస్టు స్పాన్సర్‌గా నిర్వహించిన టోర్నమెంట్‌లో ఓపెన్ విభాగంలో ఛాంపియన్‌గా దర్శన్ ఎన్ 5.5/6 పాయింట్లు, రన్నరప్‌గా మహంత్ కె 4.5/6 పాయింట్లు, బాలికల విభాగంలో ఛాంపియన్‌గా హరిచందన 4/6 పాయింట్లు, రన్నరప్‌గా షేక్ ఆసి అలీ 3/6 పాయింట్లు సాధించారు. వీరు విజయవాడ వేదికగా ఈనెల 25 నుంచి 30వతేదీ వరకూ జరగబోయే స్పార్క్ చెస్ అకాడమీ 1వ ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్-2024లో జిల్లా తరపున పాల్గొంటారన్నారు. ఈటోర్నమెంట్ ప్రవేశ రుసం రూ.20వేలను డాక్టర్ సుప్రజాచౌదరి సుబ్బమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, ఏ1 ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ ఉదయ్‌కుమార్ నాయుడు, స్పాన్సర్ సుప్రజాచౌదరి, చీఫ్ ఆర్బిటర్ మల్లికార్జున, టోర్నమెంట్ కోఆర్డినేటర్లు గోవిందరాజులు, మెహరాజ్, తదితరులు తెలిపారు.

విజయకేతనం చూపుతున్న టోర్నమెంట్ విజేతలు

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి : శైలజానాథ్

ప్రజాశక్తి సింగనమల

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శైలజానాథ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని శివపురం, బండమీదపల్లి, చక్రాయపేట, పోతురాజుకాలవ, పెరవలి, పెద్ద జలాలపురం, జూలాకాలువ, కొరివిపల్లి, అలంకరాయునిపేట, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా నియోజకవర్గాన్ని ఎవరూ చేయని విధంగా అభివృద్ధి చేశానన్నారు. ప్రతి ఊరికీ పాఠశాల, రోడ్లు, డ్రెయినేజీలు, ఆసుపత్రికి కట్టించానని గుర్తు చేశారు. కావున రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా శివపురం గ్రామంలో వైసిపి నుంచి బ్రహ్మయ్య ఆచారితోపాటు 10 కుటుంబాలు శైలజనాథ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రామ్‌చరణ్‌యాదవ్, బుక్కరాయసముద్రం కాంగ్రెస్ మండల కన్వీనర్ మారిసెట్టి సురేష్, నార్పల కన్వీనర్ రామాంజనేయులు, పుట్లూరు కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, నారాయణస్వామి వడ్డే, శింగనమల యూత్ కాంగ్రెస్ ఆది, నాయకులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న సాకే శైలజనాథ్

బెళుగుప్పలో 70శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-బెళుగుప్ప

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 70శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 311 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలంలో మొదటి మూడు స్థానాలు శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీనివాస విద్యానికేతన్‌కు చెందిన నిహారిక 568, యశ్వంత్‌కుమార్ నాయక్ 557, కార్తీక్ 556 మార్కులు సాధించారన్నారు. నరసాపురం ప్రభుత్వ పాఠశాలలో చదివిన అశ్విని 547, కాలువపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో కీర్తన 545, గుండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పందనరెడ్డి 539 మార్కులు సాధించారన్నారు.

నిహారిక 568

యశ్వంత్‌కుమార్ నాయక్ 557

కార్తీక్ 556

పామిడిలో విద్యార్థుల ప్రతిభ

పామిడి : మండల వ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 72.88, ప్రయివేట్ పాఠశాలల్లో 97.44శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు జయానాయక్, సత్యనారాయణ తెలిపారు. మండలంలోని దుర్గాసాయి ప్రయివేటు పాఠశాలలో విద్యనభ్యసించిన సచిన్ 588 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఎపి మోడల్ స్కూల్‌లో 97.87, టి.సి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 64.97, ఎద్దులపల్లి కేజీబీవీ పాఠశాలలో 58.11, ఖాదర్‌పేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 77.78, పామిడి జెడ్పీహెచ్ఎస్‌లో 61.76, ఎస్ఎఫ్ఎస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 97.40, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 95.83, సరస్వతీ విద్యా మందిరంలో 100, శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 100, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 100, ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 93.02 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు..

సమస్యల పరిష్కారానికి కృషి

గుత్తి : మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపిపి జి.విశాలాక్షి సూచించారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా గత మూడు నెలల్లో జరిగిన ప్రగతి, ప్రతిపాదనలను ఆయా శాఖల అధికారులు వివరించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలని సర్పంచులు కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఇఒఆర్‌డి శివాజీరెడ్డి, వైస్ ఎంపిపి నాగేశ్వరమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇఇ మంజునాథ్, పిఆర్ ఎఇ మల్లేష్‌నాయక్, ఎపిఒ మద్దిలేటి, సర్పంచులు చిన్న ఆంజనేయులు, చిదంబరి, ఎంపిటిసిలు చిన్న వీరన్నగౌడ్, లాలెప్ప, సుమలత, శంకరమ్మ, కార్యదర్శులు ధనలక్ష్మి, ప్రవీణ్‌కుమార్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది అబ్దుల్, వాసు పాల్గొన్నారు.

'సెయింట్ అగస్టైన్'లో వందశాతం ఫలితాలు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థినులతో సెయింట్ అగస్టీన్ ప్రధానోపాధ్యాయురాలు విజయ కాస్పరస్

నగరంలోని రామ చంద్రనగర్‌లో ఉన్న సెయింట్ అగస్టైన్ పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కాస్పరస్ తెలిపారు. పాఠశాల నుంచి 85 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరితో 591 మార్కులతో సమెరెన్ తాజ్ ప్రథమ స్థానంలో, సమీరా 583 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. తమ పాఠశాలలో గతం నుంచి కూడా ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే ఉన్నామన్నారు. దీన్ని కొనసాగిస్తూ ఈసారి కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు వివరించారు. వీటి వెనుక ఉపాధ్యాయుల పట్టుదల, విద్యార్థుల క్రమశిక్షణ ఎంతో ఉందన్నారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇదే ఫలితాలను కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

గుడ్ చిల్డ్రన్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మారుతీనగర్‌లోని గుడ్ చిల్డ్రన్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని కె.తేజ జ్యోతి 594 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని కరస్పాండెంట్ గాజుల చంద్ర, అకడమిక్ డైరెక్టర్ గి.పవన్‌కుమార్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు వందశాతం ఉతీర్ణతతోపాటు 500 మార్కులకు పైబడి 64 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో గుణాత్మక విద్యావిధానం, పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులు అన్నిరంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు.

'శ్రీసాయి విద్యానికేతన్'లో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన సాయినాథ్‌గౌడ్ 565, సబిహాబేగం 551, జ్ఞాన దీపిక 545, కె.చందన 543, విష్ణువర్ధన్‌రెడ్డి 543 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పుల్లారెడ్డి తెలిపారు. అలాగే 500 మార్కులకుపైగా 12 మంది విద్యార్థులు పాసయ్యారన్నారు. ఈమేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్‌తోపాటు ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి రాఘవరెడ్డి అభినందించారు.

సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడిన సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు సత్తాచాటారు. బీసీ సంక్షేమ శాఖ హాస్టళ్లలో 560 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 448 మంది ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి కుష్బూకొఠారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 234 మంది ప్రథమ శ్రేణిలో పాసయ్యారన్నారు. రాయదుర్గం బీసీ బాలికల హాస్టల్‌లో విద్యనభ్యసించే అఖిల 560 మార్కులు సాధించి ప్రథమ శ్రేణులో నిలిచిందన్నారు. అలాగే పీకే చెరువు బాయ్స్ హాస్టల్‌లో వేణు 537, శింగనమల బీసీ హాస్టల్‌లో అఖిల్‌కుమార్ 553, ఉరవకొండ బీసీ హాస్టల్ విద్యార్థి 548 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు.

గుత్తిలో ఐదు పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుత్తి

ఎస్.అర్షిత 585   నక్షత్ర 585

పది ఫలితాల్లో మండలంలో ఐదు పాఠశాలల్లో విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి బి.రవినాయక్ తెలిపారు. ఎపి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, ఎపి బాలికల గురుకుల పాఠశాల, రెహనా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, శ్రీ రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, పద్మవాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూళ్లలో వందశాతం ఉత్తీర్ణత సాధించాచినట్లు తెలిపారు. కెప్టెన్ కేకే స్వామి పాఠశాల విద్యార్థి వి.విష్ణుతేజ 588, మహర్షి దయానంద గురుకులం విద్యార్థి వడ్డే భార్గవ 586, గుడ్ షెపర్డ్ విద్యార్థిని వి.పూజిత 585, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్.అర్షిత 585 మార్కులు సాధించారని వివరించారు.

లక్ష్మి హైస్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

అత్యధిక మార్కులు సాధించిన లక్ష్మీ స్కూల్ విద్యార్థులు

టెన్త్ ఫలితాల్లో నగరంలోని లక్ష్మి గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన బి.జష్ణవి 594 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచిందని కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈమెతోపాటు వి.ప్రహల్య 593, టి.నవదీప్, గణేశ్ 591, మోక్షిత 591, షంషియా నాజ్ 591, శిరీష్ 590 మార్కులు సాధించినట్లు తెలిపారు. 590 పైన ఏడుగురు, 580పైన 26, 570పైన 47, 560పైన 66, 550పైన 88 మంది విద్యార్థులు పాసైనట్లు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యాసంస్థల విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం సంతోషకరంగా ఉందన్నారు.

ప్రసాద్ స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

ఫయాజ్ 596   తాణ్య 594   బాలాజీ 590

స్థానిక రెండవ రోడ్డులోని ప్రసాద్ స్కూల్ పాఠశాల విద్యార్థులు 10 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తాచాటారు. పాఠశాల చెందిన ఫయాజ్ 596 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచారు. అదేక్రమంలో పాఠశాల చెందిన తాన్య 594, బాలాజీ 590, ఆఫ్రిద్ 590, రక్షిత 589, నిహా అంజుమ్ 588, విష్ణుభరత్ 585, లిఖిత 583, మహిత 582 మార్కులు సాధించి ఘనత చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ గంగాధర్ యుగంధర్ ఉపాధ్యాయులు విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు.

గుంతకల్లు భాష్యం జయకేతనం

ప్రజాశక్తి-గుంతకల్లు

కేక్ కోస్తున్న భాష్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు

పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణతతోపాటు పలువురు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవడంతో పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. పిఎన్.వి.వైష్ణవి 582, ఎస్.జుబేధ 577, ఎ.వరుణ్‌కుమార్ 576 మార్కులు సాధించారు. అలాగే 500కుపైగా 22 మంది, 400కుపైగా 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, వైస్ ఛైర్మన్ హనుమంతురావు, రాయలసీమ జెడ్ఇఒ బి.అనిల్‌కుమార్, ప్రిన్సిపల్ భార్గవి అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు.

'శ్రీవాణి' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-తాడిపత్రి

లక్ష్మీసుధీశ 593   మధు లత 592   విష్ణు ప్రియ 591

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని శ్రీవాణి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచినట్లు శ్రీవాణి విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.గంగాధర్ తెలిపారు. ఇ.లక్ష్మీసుదీశ 593, మధులత 592, విష్ణుప్రియ 591 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారన్నారు. అలాగే పాఠశాలలో 192 మంది పరీక్షలు రాయగా 190 మంది పాలై 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వీరిలో 139 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారన్నారు.

మండల వ్యాప్తంగా 79 శాతం ఉత్తీర్ణత

కీర్తన (579)

పుట్లూరు : మండలవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో టెన్త్ ఫలితాల్లో 79 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో చదివిన కె.కీర్తన 579 మార్కులు సాధించి మండల స్థాయి టాపర్‌గా నిలిచారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 93, పుట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79.30, కస్తూరిబా పాఠశాలలో 73.50, కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 74, ఎస్.గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80, వెళ్ళుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 58.33, ఎస్.కొండపల్లి ఉన్నత పాఠశాలలో 88.80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తెలిపారు.

రుద్రంపేట బాలాజీ హైస్కూల్ విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

కైలాష్ 576   మనోజ్‌కుమార్ 575   చరణ్‌తేజ్ 555

రుద్రంపేట పంచా యతీ ఆలమూరు రోడ్డులో ఉన్న బాలాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్, డైరెక్టర్ కె.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఏ.కైలాష్ 576, ఆర్.మనోజ్‌కుమార్‌రెడ్డి 575, పి.చరణ్‌తేజ 555, పూజారి మధు 507, జి.అరున్‌కుమార్ 506, ఎం.ఉషా 504 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారన్నారు. వీరితో అత్యధిక మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉతీర్ణత సాధించినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన చేయడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

'భాష్యం'లో మెరిసిన విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యం

పదవ తరగతి ఫలితాల్లో అనంత భాష్యం విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. పాఠశాల చెందిన సఫియాభాను 589 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే మనస్వి 588, దిలియా 583, ధనియా, ఫిర్దోసి 582 మార్కులు సాధించి సత్తాచాటారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామక్రిష్ణ, డైరెక్టర్ హనుమంతురావు, రాయలసీమ జోన్ సిఇఒ అనిల్‌కుమార్, అనంతపురం జెడ్ఇఒ రవివర్మ అభినందించారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ డైరెక్టర్ హనుమంతురావు, కరికులం ప్లానింగ్ సిఇఒ అనిల్‌కుమార్ గైడెన్స్, సిబ్బంది కృషి కారణంగానే ఉత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సఫియాభాను 589   మనస్వి 588   దిలియా 583   ఫిర్దోసి 582

మండల టాపర్‌గా 'మౌర్య' విద్యార్థి

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండలం పరిధిలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలో వెలసిన మౌర్య పాఠశాల విద్యార్థి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచాడు. మౌర్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పునీత్ చౌదరి 579 మార్కులతో మండలంలో మొదటిస్థానంలో నిలిచినట్లు కరస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు తెలిపారు. మండలం పరిధిలోని చీమలవాగుపల్లి ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి స్వరూప 551 మార్కులతో ద్వితీయస్థానంలో నిలిచినట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. కాగా చీమలవాగుపల్లి జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 87.5, ముచ్చుకోట జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 86.99, నరసాపురం జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 86, జూటూరు కస్తూరిబా గాంధీ హైస్కూల్‌లో 82.05, పెద్దయక్కలూరు జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 80, అమ్మలదిన్నె జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 67.65, గార్లదిన్నె జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 66.64, జూటూరు జెడ్పీహెచ్ స్కూల్‌లో 64.71, పెద్దపప్పూరు జెడ్పీహెచ్ హైస్కూల్‌లో 60, మౌర్య ప్రయివేటు పాఠశాలలో 97.44, సాయిరాం ప్రయివేటు పాఠశాలలో 94.44 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు.

'పది'లో బాలికలదే హవా

మండల టాపర్‌గా 'అనంత' విద్యానికేతన్ విద్యార్థి

బుక్కరాయసముద్రం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో బాలికదే హవా కొనసాగింది. ముఖ్యంగా మండల కేంద్రం సమీపంలోని అనంత విద్యానికేతన్ విద్యార్థి కె.అనూషా 572, లోహిత్‌రెడ్డి 570 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయిటు పాఠశాలల్లో 889 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఫస్ట్‌క్లాస్ 557, సెకండ్ క్లాస్ 118, థర్డ్ క్లాస్ 105 మంది మంది విద్యార్థులు పాసైనట్లు మండల విద్యాధికారులు తెలిపారు. అలాగే వాణి హైస్కూల్‌లో వై.విష్ణప్రియ 561 మార్కులు సాధించింది.

'పది'లో 85శాతం ఉత్తీర్ణత

పెద్దవడుగూరు : మండలవ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులు 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రాముడు, కస్తూరిబా గాంధీ బాలికల ఎస్ఒ ఉషా తెలిపారు. ఆయా పాఠశాలల్లో 339 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 281మంది ఉత్తీర్ణతను సాధించారన్నారు. కెజిబివిలో విద్యనభ్యసించిన అమృత 554 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు. అలాగే లక్షుంపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో 90, పెద్దవడుగూరు ఉన్నత పాఠశాలలో 89మంది, చిత్రచేడు ఉన్నత పాఠశాలలో 89 శాతం, దిమ్మగుడిలో 90శాతం, కిష్టిపాడులో 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తెలిపారు.

పదవ తరగతి పరీక్షల్లో 91.34 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కొత్తచెరువు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 91.34శాతం ఉత్తీర్ణత నమోదయిందని ఎంఇఓ జయచంద్ర తెలిపారు మండల వ్యాప్తంగా 439 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 401 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన గుణశేఖర్, 593 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచారన్నారు. చనరాశి పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన సరిత, 591 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.

బీ ఫామ్ తీసుకున్న కందికుంట

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కదిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా బీఫామ్‌ను సోమవారం అందుకున్నారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో ఆయన బీఫామ్ అందుకున్నారు. మంచి మెజార్టీ సాధించి విజయంతో తిరిగి రావాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కందికుంటకు కోరారు.

గాండ్ల పెంటలో 88.93 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - గాండ్లపెంట

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 88. 93 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయిందని ఎంఇఓ కృష్ణానాయక్ తెలిపారు. 228 మంది పరీక్షలు హాజరు అందులో 206 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. పది ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హవా కొనసాగించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ కే మహేష్ బాబు తెలిపారు.

మండల టాపర్ స్కూల్ గా టేకులోడు గురుకులం

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల పరిధిలోని మహాత్మ జ్యోతి బాపూలే (టేకులోడు గురుకుల పాఠశాల) విద్యార్థినిలు విజయకేతనం ఎగరవేశారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా 98.7 శాతం ఉత్తీర్ణత సాధించి మండల టాప్ స్కూల్ గా నిలిచింది. ఇక మండలం లోని టాప్ రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఎ.శ్రీలేఖ 588 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలవగా జి.ధనలక్ష్మి 586 మార్కులతో రెండవ టాపర్‌గా నిలిచింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంభూపాల్ రెడ్డి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

తలుపుల: తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనపర్చారు. మొత్తం 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 167 మంది ఉత్తీర్ణత సాధించారు. సుశాంత్ రెడ్డి 589 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానం సాధించగా హాసిని 584 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. 500 మార్కులు పై సాధించిన విద్యార్థులు 55 మంది ఉండగా మొత్తం 150 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. 13 మంది విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. నియోజకవర్గంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిలవడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరన్న, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం : పల్లె

ప్రజాశక్తి - బుక్కపట్నం

ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

టిడిపిలో పలువురు చేరిక

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన దాదాపు 20 కుటుంబాలు సింధూర సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు సామకోటి ఆదినారాయణ,మాజీ సర్పంచ్ సాకే యశోద,లావణ్య గౌడ్,మాజీ ఎంపీపీ బాలు, సుబ్బారెడ్డి, వెంకటరాముడు, అబ్దుల్లా, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, సంజీవ రాయుడు, గంగాధర్, మీసాల మురళి, సయ్యద్ బాషా, సతీష్ అశోక్, మన్సూర్, వాజిద్, మంజునాథ్, భాస్కర్, మహేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు వికలాంగ విద్యార్థి ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చిలమత్తూరు

కోడూరు పాఠశాలకు చెందిన వికలాంగ విద్యార్థి శనగానపల్లి వరుణ్ కుమార్ రెడ్డి పది ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించాడు. తొలి రోజు పరీక్షను వాలెంటీర్ లేకుండానే రాయడంతో కేవలం 11 మార్కులు వచ్చాయి. వికలాంగుడికి స్క్రైబ్ ఏర్పాటు చేయక పోవడంపై ప్రజాశక్తిలో అప్పట్లో కథనం ప్రచురితమైంది. అందుకు స్పందించిన విద్యాశాఖ అధికారులు స్క్రైబ్ ను ఏర్పాటు చేశారు. తర్వాతి పరీక్షలలో ఉత్తీర్ణతకు సరిపడా మార్కులు రావడంతో ఎట్టకేలకు వికలాంగ కోటా క్రింద 194 మార్కులతో వరుణ్ కుమార్ రెడ్డి ఉత్తీర్ణత సాధించాడు.

బిఎస్ఆర్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని సంజయ్ నగర్లో గల బిఎస్సార్ పురపాలక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపర్చారని పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ తెలిపారు. 223 మంది పరీక్షలు రాయగా అందులో 189 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. జి.సాగర్ 593, దుర్గ సాయి చరణ్ 591, సి. తులసి కార్తీక్ 589 మార్కులతో ప్రతిభ కనపర్చారన్నారు. 500 మార్కులు పైగా 64 మంది విద్యార్థులు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.

ప్రజలు పాలకులు కావాలన్నదే బిఎస్‌పి ధ్యేయం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజలంతా పాలనలో భాగస్వామ్యం కావాలన్నదే బహుజన సమాజ్‌వాదీ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆపార్టీ నాయకులు అంపావతి గోవిందు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు ఆయనకు మద్దతు తెలపగా ఆర్డీవో భాగ్యరేఖకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి గోవిందు విలేకరులతో మాట్లాడుతూ బహుజన సమాజ్‌వాదీ పార్టీ అంటే ప్రజలందరి పార్టీ అని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన కొనసాగించడమే తమ ఉద్దేశ్యమని అన్నారు. ప్రస్తుత రాజకీయాలు కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమయ్యాయని విమర్శించారు. ఐదు సంవత్సరాల నుండి ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఎన్నో ఉద్యమాలు సైతం చేశామని తమ లాంటి వారికి అధికారం కల్పిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో రెండు పార్టీలు ఒకే కులం ఏలు బడిలో ఉన్నాయని దాని వలన బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని విమర్శించారు. నియోజకవర్గంలో దోపిడీలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ఇలాంటి వ్యక్తులకు మళ్లీ అధికారం అప్పచెపితే దోపిడీలు మరింత పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వై రామచంద్ర ప్రసాద్, మండల కన్వీనర్ గంగాధర్, రామచంద్ర ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అండగా ఉంటా : టిడిపి

పరిగి : దళితులను అత్యున్నత స్థానాల్లో నిలబెట్టిన ఘనత చంద్రబాబుదేనని వారిని అన్ని విధాల అభివృద్ధి టిడిపి ప్రభుత్వంలో జరిగిందని పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం పరిగి మండల కేంద్రంలోని బీరలింగేశ్వరస్వామి కళ్యాణమండపంలో నిర్వహించిన నియోజకవర్గ దళిత సమ్మేళన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకపోయినా ప్రతి పంచాయతీ కేంద్రాలలో బాబా అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశానని చెప్పారు. ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు నరేంద్ర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు డిఎస్ఎల్ శ్రీనివాసులు, గోపి, మాజీ ఎంపిపి లక్ష్మీదేవమ్మ, గంగాధర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంటను గెలిపించాలని కందికుంట యశోద దేవి ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పట్టణంలోని 35వ వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ ద్వారా అందజేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బ్లూ మూన్ శివశంకర, డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ రంగారెడ్డి,గుత్తా గోపాల్ నాయుడు, కొయ్య రాజేంద్రనాయుడు,పాలినేని శీన,కె.శ్రీనివాసులు,అహమ్మద్ అలీ, కౌన్సిలర్లు ఆల్భా ముస్తఫా,బహద్దీన్, ఎమ్.ఎస్. ఫయాజ్, మహబూబ్ బాషా, క్రిష్టప్ప, చిన్నప్పరెడ్డి, పర్వీన్ బాను, గంగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే రహదారులు, భవనాలేనా..?

కాంగ్రెస్ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

అభివృద్ధి అంటే రహదారులు, భవనాలే కాదని రైతులకు సాగు, తాగునీరు, నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే నిజమైన అభివృద్ధి అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం నియోజకవర్గంలోని అమడగూరు మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఏ. కొత్తపల్లి, పుట్టవాండ్లపల్లి, పోట్ల నారాయణరెడ్డి పల్లి, మండల కేంద్రమైన అమడగురులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఏ, కొత్తపల్లి, పుట్టవాండ్లపల్లి తదితర గ్రామాలలో ఘన స్వాగతం పలికారు. యువకులు బాణాసంచ పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 9 గ్యారెంటీ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి, వైసిపి నాయకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో అనేకమంది పేదలకు సొంత ఇల్లు లేదన్నారు. యువతకు ఉపాధి లేక నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, గతంలో మంత్రిగా పనిచేసిన పల్లె రఘునాథ్ రెడ్డి గత పది ఏళ్లుగా నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. మాటల గారడి ప్రదర్శించే శ్రీధర్ రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి లాంటి నాయకులు మనకు అవసరమా అని ఓటర్లను ప్రశ్నించారు. ప్రజలు చైతన్యవంతులై తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేసి వేయించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి, నల్లమాడ కన్వీనర్లు గంగాధర్, గౌస్‌బాషా, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప నాయుడు, సిపిఎం నాయకులు ఈఎస్ వెంకటేష్, సిద్ధు, కాంగ్రెస్ నాయకులు ఆలుకుంట్ల రామాంజనేయులు, వాసుదేవ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్‌కు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ కు మద్దతుగా ఆరవ వార్డులో కౌన్సిలర్ మోపూరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం కావాలంటే కేవలం సీఎం జగన్ తోనే సాధ్యమన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి మక్బూల్‌కు అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు పఠాన్ సాదిక్, అబ్బుకుంట రాజశేఖర్ రెడ్డి, పిచ్చిలి శంకర్, భాస్కర్, గంగాధర్, చెన్నూర్, రెడ్డి శేఖర్, మహబూబ్ భాష, దుర్గం బబ్జాన్, కిరణ్ కుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - బుక్కపట్నం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా బాలికలు తమ సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 444 మంది విద్యార్థులు హాజరుకాగా 382 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఓ గోపాల్ నాయక్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సౌమ్య 592 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిందన్నారు. అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థిని మహిత 590 మార్కులతో రెండవ స్థానంలోనూ,570 మార్కులతో మారాల విద్యార్థిని ముజీఫిరా మూడో స్థానంలో నిలిచారన్నారు.

ఆరోగ్యశ్రీ అనుసంధానం పేరిట ఘరానా మోసం..!

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఆరోగ్యశ్రీ అనుసంధానం చేస్తానని చెప్పి జ్యోతి అనే మహిళ అకౌంట్ నుండి రూ.60 వేలు సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఈ మేరకు సోమవారం బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బాధిత మహిళ తెలిపిన వివరాలు... శనివారం ఒక వ్యక్తి జ్యోతి అనే మహిళకు ఫోన్ చేసి ఆరోగ్యశ్రీ అనుసంధానం చేయాలని వివరాలు అడిగాడు. ఈసందర్భంగా మొబైల్‌కు ఓటీపీ వచ్చిందని చెప్పాలని కోరగా ఈమె చెప్పింది. దీంతో యూపిఐ ద్వారా రూ. 60వేల నగదు బదిలీ చేసుకున్నాడు. దీంతో బాధిత మహిళ తనకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అభిషేక్-564

వై.సైలేష్-556

ఆర్.ప్రతాప్ - 554

'టీచ్' విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

కె.ప్రశాంత్ - 554

జివి.సాయివెంకట్ - 549

ప్రజాశక్తి-రొద్దం

పదో తరగతి ఫలితాల్లో టీచ్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటారు. మొత్తం 36 మందికి 35 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. వారిలో 17 మంది 500కు పైగా, 14 మంది 400కు పైగా మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ తిమ్మారెడ్డి తెలిపారు. అందులో అభిషేక్-564, వై.సైలేష్-556, ఆర్.ప్రతాప్ 554, కె.ప్రశాంత్ 554, జివి.సాయి వెంకట్-549, కె.భరత్-545, కె.జగదీష్-543, ఎల్.సిద్దార్థ-534, యస్వంతరావు-530, బిఎన్.అజిత్ కుమార్-527, కె.చంద్రశేఖర్‌గౌడ్-525, డి.ఖలీం-524, జి.బిందు-522, జి.గోవర్ధనరావు-520, కె.అనూష-516, ఎస్.అలియా-511, జి.కీర్తి-510 మార్కులు సాధించారు.

కె.శాంతన్ - 591

కె.మోహిత్ - 585

ఎస్‌బి.అక్షయభారతి-573

ప్రగతి, గ్లోబల్ జెన్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి -సోమందేపల్లి

పదో తరగతి ఫలితాల్లో పెనుకొండ పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. కె.శాంతన్ అత్యధికంగా 591 మార్కులతో మండల టాపర్‌గా నిలి చాడు. కె.మోహిత్ 585, ఎస్‌బి.అక్షయ భారతి 573 మార్కులు సాంధించారు. గ్లోబల్ జెన్ పాఠశాలలో మొత్తం 34 మందిలో 19 మంది 500కు పైగా, ప్రగతి పాఠశాలలో మొత్తం 32 మందికి 14 మంది 500కు పైగా మార్కులు సాధించినట్లు ఆయా పాఠశాలల కరస్పాండెంట్ యు.శ్రీనివాసులు తెలిపారు. విద్యార్థులు ఘన విజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థుల కృషి, పట్టుదలను, తల్లితండ్రుల ప్రోత్సాహాన్ని, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. వంద శాతం ఫలితాలు సాధించడం పట్ల హెచ్‌ఎం డా. మంజువాణి హర్షం వ్యక్తం చేశారు. విజయానికి కారణమైన డైరెక్టర్స్ సాయిసృజన, సాయిశ్రీధర్‌ను కరస్పాండెంట్ అభినందించారు.

రాయదుర్గం మండలంలో 78 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రాయదుర్గం

కె.ఈరన్న - 587

మండలంలో పదో తరగతి పరీక్షల్లో 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ నాగమణి తెలిపారు. 6 ప్రయివేట్, 17 ప్రభుత్వ పాఠశాలల నుంచి 1,447 మంది పరీక్షలు రాయగా 1,133 మంది(78.3 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బాలురు 73 శాతం, బాలికలు 84 శాతం ఉత్తీర్ణులయ్యారు. మండల స్థాయిలో రాయదుర్గం పట్టణానికి చెందిన సెయింట్ పాల్ హైస్కూల్ విద్యార్థిని టి.మైత్రి 595 మార్కులతో మొదటి స్థానం, మోడల్ స్కూల్‌కు చెందిన పిటి.చరిత 589, వాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన కె.ఈరన్న 587 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.స్వప్న, బాల గంగాధర్ తిలక్, మున్సిపల్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎం.వైష్ణవి 585 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారు. 17 ప్రభుత్వ పాఠశాల్లో 74 శాతం, 6 ప్రయివేట్ పాఠశాలల్లో 96 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని గ్రామీణ పాఠశాలలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 62 శాతం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 78 శాతం ఉత్తీర్ణులయ్యారు. పట్టణంలోని 6 ప్రయివేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారు.

టి.మైత్రి 595

కె.మహిత - 586

ఎస్.ప్రీతి - 586

'సెయింట్ పాల్' ప్రభంజనం

ప్రజాశక్తి-రాయదుర్గం

వి.హంసస్విని - 580

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాయదుర్గం పట్టణంలోని సెయింట్ పాల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వంద మంది పరీక్షలు రాయగా 97 మంది(97శాతం) ఉత్తీర్ణత సాధించారు. టి.మైత్రి 595 మార్కులతో పట్టణ టాపర్‌గా నిలిచింది. ఎస్.ప్రీతి, కె.మహిత 586, వి.హంసస్విని 580 మార్కులు సాధించారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల కరస్పాండెంట్ బి.సుగుణజ్యోతి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

యువకిషోర్‌రెడ్డి-596

హారిక - 585

వర్షనీయ - 585

'శ్రీ చైతన్య' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- గోరంట్ల

టెన్త్ ఫలితాల్లో పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 44 మంది పరీక్షలు రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. యువకిషోర్‌రెడ్డి 596 మార్కులు సాధించి స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే హారిక- 585, వర్షనీయ-585, అమూల్య-583, హాసిని-582, సాయి యశ్వంత్ యాదవ్- 582 మార్కులు సాధించారని తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించారని ప్రిన్సిపల్ అభినందించారు.

అమూల్య-583

హాసిని-582

సాయి యశ్వంత్ యాదవ్- 582

డి.హీరేహాల్ టాపర్ 'బాల మేధావి' విద్యార్థి

ప్రజాశక్తి-రాయదుర్గం

డి.సాత్విక్ - 584

పదో తరగతి పరీక్షల్లో డి.హీరేహాల్ మండలంలోని కళ్యాణ గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థి 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ వన్నూరుస్వామి తెలిపారు. మొత్తం 21 మంది పరీక్షలు రాయగా 21 మంది ప్రథమ శ్రేణిలో (వంద శాతం) ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. దేవరింటి సాత్విక్ (తండ్రి మోహన్ రెడ్డి) 584 మార్కులతో మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచాడన్నారు. విద్యార్థులు ఇంతటి ఘనతను సాధించ డానికి కృషి చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కరస్పాండెంట్ ఎం.వన్నూర్‌స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

వైసిపికి అపూర్వ ఆదరణ : మెట్టు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్ర వ్యాప్తంగా వైసిపికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. మెట్టు సోమవారం నామినేషన్ వేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు అత్యంత ఆదరణ పొందాయన్నారు. ఆయన చేపట్టిన బస్సు యాత్రకు విశేష స్పందన వచ్చిందన్నారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ నెల 25వ తేదీ మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు. ఆయన వెంట గౌని ఉపేంద్ర రెడ్డి, ఆరవ శివప్ప, న్యాయవాది వెంకటరెడ్డి ఉన్నారు.

నామినేషన్ దాఖలుకు అనుమతి నిరాకరణ

రాయదుర్గం : భారత చైతన్య యువజన(బిసివై) పార్టీ రాయదుర్గం అసెంబ్లీ అభ్యర్థి, రాయదుర్గం రైతు రక్షణ వేదిక కన్వీనర్ గౌని ప్రతాపరెడ్డి సోమవారం నామినేషన్ వేసేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్దకు వెళ్లారు. అయితే అప్పటికే మధ్యాహ్నం 3 గంటలు కావడంతో రాయ దుర్గం రూరల్ సిఐ ప్రసాద్‌బాబు ఈ రోజు సమయం ముగిసిందని ఆయనను ఆర్వో కార్యాలయంలోకి అనుమతించలేదు. గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నామినేషన్ సిద్ధం చేసుకోవడంలో కాస్త జాప్యం జరిగిందని మంగళవారం నామినేషన్ దాఖలు చేస్తానని తెలిపారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి స్పెషల్ పార్టీ సిబ్బందితో సోమవారం అనంతపురం రూరల్ మండలంలోని క్రిష్ణరెడ్డిపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, నగదు, తదితర వస్తువులు అక్రమంగా రవాణా కాకుండా ఉండేందుకు వాహనాల తనిఖీ చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఉద్దేశించిన ఎటువంటి వస్తువులనైనా సీజ్ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీఎస్పీతో పాటు ఇటుకలపల్లి సిఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రాఘవేంద్ర, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

రాయదుర్గం : స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం సిఐ శ్రీనివాసులు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించి ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని హెచ్చరించారు. ప్రశాంతంగా జీవించాలని, పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ

టిడిపిని గెలిపించండి

హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ

ప్రజాశక్తి-లేపాక్షి

వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ కోరారు. ఆయన సోమవారం మండలంలోని పులమితి, సడ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాలయ్యకు టిడిపి శ్రేణులు, గ్రామస్తులు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మానెంపల్లి, సిరివరం, మైదుగోళం, కోడిపల్లి పంచాయతీల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్, బాబుష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, సిఎం జగన్ అండ్ కో అరాచకాలు, దౌర్జన్యాలను వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు అభి, మారుతీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో విజయ సంకేతం చూపుతున్న బాలకృష్ణ

ప్రజల రక్షణ, భద్రతే పోలీసుల లక్ష్యం : ఎస్పీ

ప్రజాశక్తి-సోమందేపల్లి

అన్ని వర్గాల ప్రజలకు పూర్తిస్థాయిలో రక్షణ, భద్రత కల్పించడమే పోలీసుల లక్ష్యమని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ సోమవారం పెనుకొండ నియోజకవర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఒకటైన నాగులూరు గ్రామానికి వెళ్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. అందుకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజలు ప్రశాంతంగా ఉంటూ ఎటువంటి గొడవలకు పోకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని సూచించారు. గ్రామాలు, కాలనీల్లో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలకు దూరంగా ఉండాలని, అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్పీ వెంట పెనుకొండ డీఎస్పీ బాజీజాన్‌సైదు, సిఐ యుగంధర్, ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నాగులూరులో ప్రజలకు సూచనలు చేస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆశీర్వదించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు

గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మరో మారు ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ మంగమ్మ, వైసిపి నాయకురాలు తోపుదుర్తి శైలజారెడ్డి ప్రజలను కోరారు. వారు సోమవారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. జగన్ పాలనలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజక వర్గంలో పూర్తి ప్రశాంత వాతావరణం ఏర్పడిందన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే వైసిపికి పట్టం కట్టాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి హిందూపురం ఎంపిగా బోయ శాంతమ్మ ను, రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, ఛైర్మన్లు, డైరెక్టర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మంగమ్మ, శైలజారెడ్డి

టిడిపి నుంచి వైసిపిలో చేరిక

రాయదుర్గం : పట్టణంలోని 14వ వార్డ్ చెందిన 20 కుటుంబాలు సోమవారం టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. వారికి రాయదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పొరాలు శిల్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో చేరిన మహిళలు

అట్టహాసంగా 'అనంత' నామినేషన్

ప్రజాశక్తి-అనంతపురం

మండుటెండను సైతం లెక్క చేయకుండా వైసిపి శ్రేణులు కదం తొక్కగా సోమవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ఆయన కోర్టు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం స్వగృహం వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. టవర్ క్లాక్ బ్రిడ్జి కింది భాగంలో మహిళలు వైఎస్ జగన్, అనంత చిత్రపటాలను చేతపట్టకుని స్వాగతం పలికారు. అక్కడ అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ప్రచార రథంపైకి ఎక్కి అనంతతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. టవర్ క్లాక్ వద్ద వైసిపి నాయకురాళ్లు అనంతకు హారతులు పట్టారు. కళాకారులు, యువకులు కేరింతలు కొడుతూ 'జై జగన్.. జై అనంత' నినాదాలు చేస్తూ ఉర్రూతలూగించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకోగానే అనంత వెంకట రామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆర్‌డిఒ కార్యాలయం చేరుకుని నామినేషన్ వేశారు.

బైక్ ర్యాలీ.. గజమాలలతో స్వాగతం

అనంత వెంకటరామిరెడ్డి నామినేషన్ వేస్తున్న నేపథ్యంలో వైసిపి బిసి విభాగం రీజనల్ ఇన్‌ఛార్జి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వైసిపి జిల్లా కార్యాలయం నుంచి టవర్ క్లాక్ బ్రిడ్జి మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి టవర్ క్లాక్ వద్ద గజమాలతో సత్కరించారు. సప్తగిరి సర్కిల్ కూడలి సమీపంలో 33వ డివిజన్ కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ రిజ్వాన్ ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలికారు. ర్యాలీలో దారి పొడవునా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ర్యాలీలో అనంత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రెండు సెట్ల నామినేషన్

అనంతపురం అసెంబ్లీ అభ్యర్థిగా అనంత వెంకటరామిరెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారు. ఒక నామినేషన్‌ను అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మరో నామినేషన్‌ను వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి ప్రతిపాదించారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్‌కు నామినేషన్లను ప్రతిపాదికులతో పాటు అనంత వెంకటరామిరెడ్డి, ఆయన సోదరుడు అనంత సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్, మేయర్ మహమ్మద్ వసీం, రాగే పరశురాం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, రమేష్‌గౌడ్ అందించారు.

'అనంత'పై కేసులు నిల్

అనంత వెంకటరామిరెడ్డిపై ఒక్క కేసూ లేదు. ఈ విషయాన్ని ఆయన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బంగారం, అప్పులు లేవు. స్థిరాస్తులు రూ. 5.49 కోట్లు, ఆయన సతీమణి పేరుతో రూ. 2 కోట్లు ఉన్నాయి. చరాస్తుల విలువ రూ. 89.83 లక్షలుగా చూపించారు.

ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకులు

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కేంద్రంతో పాటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉరవకొండ నియోజకవర్గ ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, కృష్ణమూర్తితో కలిసి విడపనకల్లు మండలంలోని హావలిగి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గతంలో కాంగ్రెస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించాయన్నారు. జగన్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎలాంటి నిధులు విడుదల చేయలేదని, దీంతో కనీసం పారిశుధ్య పనులు కూడా చేపట్టలేని దుస్థితి నెలకొందన్నారు. సకాలంలో నీరందక జిబిసి రైతులు పంటలను తీవ్రంగా నష్టపోయారన్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హంద్రీనీవా కాలువ తీసుకొస్తే ప్రస్తుత పాలకులు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేకపోయారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని, హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులను పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం మిరప పంట సాగు చేసిన రైతులు ధర లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా రైతుల పక్షాన పోరాటం చేస్తానన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదా, విభజన హామీలతో పాటు ప్రతి మహిళకు రూ. లక్ష నగదు, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలు, ఏటా 2.2 లక్షల ఉద్యోగాల భర్తీ, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, పింఛను రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6వేలు ఇస్తుందన్నారు. ప్రధానంగా పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కావున ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, సిపిఎం నాయకులు ఉన్నారు.

ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

రాయదుర్గంలో రెండు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి సోమవారం ఇద్దరు అభ్యర్థుల తరపున 3 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎస్.కరుణకుమారి తెలిపారు. వైసిపి తరపున అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తరపున ఆయన సతీమణి కాలవ విజయలక్ష్మి 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. తొలి రోజు నుండి ఇప్పటి వరకూ మొత్తం 5 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఒ తెలిపారు.

ఇఆర్‌ఒకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న మెట్టు

టిడిపి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు తరపున నామినేషన్ అందజేస్తున్న సతీమణి విజయలక్ష్మి

బీఎస్పీ పెనుకొండ అభ్యర్థి నామినేషన్

పెనుకొండ : బహుజన సమాజ్ వాది పార్టీ (బీఎస్పీ) పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం.ఆదినారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

పెనుకొండలో ఇఆర్‌ఒ అపూర్వ భరత్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఎం.ఆదినారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

బ్రాహ్మణుల సంక్షేమానికి వైసిపి కృషి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక బ్రాహ్మణ కార్పొరేషన్ తో పాటు, బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించి బ్రాహ్మణుల సంక్షేమానికి ఎంతో కషి చేశారని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు జ్వాలాపురం శ్రీకాంత్ శర్మ, బ్రహ్మణ సంఘం డైరెక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు వారు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ వైసిపి బ్రాహ్మణులకు ఆర్థిక సంక్షేమంతో పాటు, రాజకీయ ప్రాధాన్యత కల్పించిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం బ్రాహ్మణ వ్యతిరేకంగా ఎన్నో నిర్ణయాలను తీసుకుందని విమర్శించారు. ఎన్నికల్లో బ్రాహ్మణులు వైసిపికి అండగా నిలవడంతో పాటు స్థానికుడైన కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించేందుకు బ్రాహ్మణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు వెంకటరమణ, లక్ష్మీపతి, నారాయణమూర్తి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపివి మోసపూరిత హామీలు : వైసిపి

ప్రజాశక్తి - నల్లచెరువు

టిడిపివి మోసపూరిత హామీలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం మండలం పరిధిలోని జోగన్నపేట, బొమ్మిరెడ్డిపల్లి, చిన్నఎల్లంపల్లి, రత్నాలపల్లి, చెవిటివారిపల్లి, తిరుమల దేవరపల్లి, మద్దిమడుగు, కే.పూలకుంట గ్రామ పంచాయతీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. టిడిపి కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి హామీలిచ్చి ఆ తరువాత తన మేనిఫెస్టోను వెబ్‌సైట్ నుంఇచ డిలీట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూల శ్రీనివాసరెడ్డి, అత్తార్ చాంద్ బాషా, ఎస్ఎండీ ఇస్మాయిల్, బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ, మైనారిటీ నాయకులు సాదత్ అలీ ఖాన్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం : బిసివై

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

లేపాక్షి హబ్ భూములను వైసిపి నాయకుల కబంధ హస్తాల నుంచి పరిరక్షించి యువతకు ఉపాధి కల్పిస్తామని భారత చైతన్య యువజన పార్టీ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి ఎస్.ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం బిసివై హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఆయన కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్డెర కులస్తులను అధికార ప్రతిపక్ష పార్టీలు గుర్తించలేదన్నారు. అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి ఆ పార్టీలు వడ్డెర్లకు ద్రోహం చేశాయన్నారు. బీసీవై రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ చేసిన సామాజిక కార్యక్రమాలు ఆకర్షితులై ఆ పార్టీలో చేరారనన్నారు. తన మీద నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు టికెట్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తమ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీవై నాయకులు నాగప్ప, సత్యనారాయణ, బాలచంద్రారెడ్డి, నారాయణప్ప, జెరిపిటి గంగాధర్, శ్రీనాథ్, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలను అందిస్తున్న ఆంజనేయులు

ఎ.హర్షిణి - 593

బి.జ్యోష్ణ - 592

ఎన్.తరుణ్‌కుమార్- 592

'గ్రేట్ వే ఇంటర్నేషనల్' విజయ కేతనం

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని పాలసముద్రం గ్రామం వద్ద ఉన్న గ్రేట్ వే ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 50 మంది పరీక్షలు రాయిగా 50 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. హర్షిణి-593, జ్యోష్ణ-592, తరుణ్ కుమార్-592, హాసిని-587తో పాటు మిగతా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

'శ్రీవివేకానంద' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- గోరంట్ల

పట్టణంలోని శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. కరస్పాండెంట్ ప్రవీణ్ మాట్లాడుతూ 68 మంది పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. హేమలత 595, వసంత్- 592, గౌతమి -589 మార్కులు సాధించారన్నారు. 36 మంది 550కి పైగా, 49 మంది 500కి పైగా మార్కులు సాధించార న్నారు. మంచి ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.

హేమలత - 595

వసంత్ - 592

గౌతమి 589

పదో తరగతి ఫలితాల్లో రొద్దం విద్యార్థుల సత్తా

మండల టాపర్లు
కెజి.రామాంజనేయులు
చాకలి దర్శన్

ప్రజాశక్తి-రొద్దం

పదో తరగతి ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు 585 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. స్థానిక మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో 104 మందికి 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎంజెబి పాఠశాలకు చెందిన కెజి.రామాంజనేయులు-585, తురకలా పట్నం పాఠశాలకు చెందిన చాకలి దర్శన్-585 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. కెజిబివి విద్యార్థిని ఆర్. అనూష-572, కొగిర పాఠశాల విద్యార్థి కె.జయశంకర్-572 మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. టీచ్ హై స్కూల్ విద్యార్థి అభిషేక్-564 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. నారనాగేపల్లి పాఠశాలలో 23 మందికి 22 మంది(95.65 శాతం), తురకలాపట్నం 45 మందికి 38 మంది(84.44 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మహాత్మ జ్యోతిబా పూలే(ఎంజెబి)లో 104 మందికి 101 మంది పాసై 97శాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో 26 మంది 500కి పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ గోపాల్ తెలిపారు. కెజిబివిలో 40మందికి 40 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించగా 13మంది 500కి పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ నాగరత్నమ్మ తెలపారు. మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 29 మందికి 28 మంది పాసైనట్లు ధనుంజయ తెలిపారు. రొద్దం పాఠశాలలో 85 మందికి 61 మంది పాసైనట్లు హెచ్ఎం తెలిపారు. కొగిర పాఠశాల లో 55 మందికి 40 మంది పాసయ్యారు. చోలెమర్రి పాఠశాలలో 27 మందికి 22 మంది (81శాతం), పెద్దమంతూరులో 55 మందికి 44(77శాతం) మంది పాసవగా వారిలో నలుగురికి 500కి పైగా మార్కులు వచ్చినట్లు తెలిపారు.

కెజి.రామాంజనేయులు(585)

చాకలి దర్శన్ (585)

అనూష (572)

జయశంకర్(572)

జి.మౌనిక - 564

రూపిత -562

అర్చన - 553

బాలికల 'గురుకులం'లో వంద శాతం ఉత్తీర్ణత

గోరంట్ల : పట్టణంలోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మొత్తం 37 మంది పరీక్షలు రాయగా 33 మంది పాసై(వంద శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యధికంగా మౌనిక 564, రూపిత 562, అర్చన 553, జ్యోతిక 546 మార్కులు సాధించగా మిగిలిన వారు కూడా మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు. అందుకు కృషి చేసి అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

పెనుకొండ గిరిజన గురుకుల పాఠశాలలో

సోమందేపల్లి : పెనుకొండ పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. మొత్తం 34 మంది హాజరు కాగా 31 మంది పాసై 98.18 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ పూల విజయకుమార్ తెలిపారు. ఎస్.త్రిష 550, హెచ్.మౌనిక 535, ఎస్.రేణుక 512, ఈ.నిహారిక 501 మార్కులు సాధించారు.

ఎస్.త్రిష - 550

హెచ్.మౌనిక - 535

ఎస్.రేణుక -512

బ్రహ్మసముద్రం మండల టాపర్ హర్షిణి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

పదో తరగతి పరీక్షల్లో మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాల విద్యార్థిని హర్షిణి 543 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందని ఎంఇఒలు ఓబుళపతి, కృష్ణానాయక్ తెలిపారు. బ్రహ్మసముద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 480 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 415 మంది పాసై (86.46శాతం) ఉత్తీర్ణత సాధించారని, 65 మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. పాలవెకంటాపురం ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మి 537 మార్కులతో ద్వితీయ స్థానం, బ్రహ్మసముద్రం ఉన్నత పాఠశాలకు చెందిన శకుంతల 535 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పదో తరగతి ఫలితాల్లో మండలంలో బాలికల హవా కొనసాగిదంన్నారు.

లేపాక్షి మండల టాపర్లు సాయికిరణ్, యువరాజు

లేపాక్షి : మండల వ్యాప్తంగా మొత్తం 557 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 449 మంది పాసయ్యారు. స్థానిక నీలం సంజీవరెడ్డి ఒరియంటల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన సాయికిరణ్(581), యువరాజు(581) మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఎంఇఒలు నాగరాజు, కుళ్లాయప్ప తెలిపారు.

సాయికిరణ్(581)

నామినేషన్ల దాఖలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి అసెంబ్లీ స్థానానికి టీడీపీ, వైసిపి, కాంగ్రెస్ పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తరపున మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ పార్థసారథి ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. టీడీపీ తరపున కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదాదేవి ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. వైసిపి అభ్యర్థి మక్బూల్ తరపున ప్రణీత్ రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కె యస్ షానవాజ్‌తో పాటు ఒక ఇండి పెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను దాఖలు చేశారు.

'పది' ఫలితాల్లో 'నవభారత్' ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

పదోతరగతి ఫలితాల్లో స్థానిక ఆజాద్‌నగర్‌లోని నవభారత్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కె.సాయిదర్శిని 585 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఎస్.లక్ష్య 577, ఎం.యశ్వంత్ 569, ఎన్.శ్రేష్ట 568, ఎం.మేఘన 566 మార్కులు సాధించారు. అలాగే 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 27 మంది విద్యార్థులు 500పైన మార్కులు సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్‌తోపాటు ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు క్రిష్ణవేణి అభినందించారు. రాబోవు రోజుల్లో మరింత నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

విజయకేతనం చూపుతున్న నవబారత్ విద్యార్థులు

విజయ స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఆజాద్‌నగర్‌లోని విజయ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఎం.పూజిత్‌క్రిష్ణయాదవ్ 583 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జి.సుజాత గంగాధర్, ప్రిన్సిపాల్ పి.తేజస్విణి తెలిపారు. జి.జశ్వంత్ 565, జుబైర్‌అహమ్మద్ 547, కె.రోజా 539, సి.మదన్‌మోహన్ 531, పి.ముబీనా 528, అఫ్జల్ 522, తరుణ్ 517, సమీర్ 517, చేతన 512, పార్థసారధి 507 మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

పూజిత్ 583 | జశ్వంత్ 565 | జుబైర్‌అహమ్మద్ 547

సత్తాచాటిన మాంటిస్సోరీ పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక సంఘమేష్ నగర్, గుత్తి రోడ్డులో ఉన్న మాంటిస్సోరీ విద్యాసంస్థల్లో విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. వి.హర్షిణి 583 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. సి.సునీల్ 577, కె.హోమశ్రీ 574, ఎం.సుఫియాన్ 572, సి.మహేష్‌బాబు 572, ఎన్.లక్ష్మిచరిత 570, పి.రోహిత్ 570, ఎస్.జైబాసన 569, ఎం.రోహిత్ 568, జా.అనూష 566, హేమంత్‌రెడ్డి 566, సి.విష్ణు 562, కె.చరిత 560, కె.సాయితేజ 559, ఎస్. అలీఅబ్బాస్ 559, ఎం.గౌతమ్ విశ్వేశ్వర 558, వి.నాగతేజశ్రీ 556, ఎం.హాసిని 556, ఎ.చరణ్‌తేజారెడ్డి 554, కె.అఖిల 553, జె.భవిష్య 551 మార్కులు సాధించారు. 550 మార్కులుపైన 21 మంది, 500 మార్కులు పైన 63 మంది విద్యార్థులున్నారు. 141 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఇంతటి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపళ్లు కె.పద్మావతి, ఏ.రమాదేవి అభినందించారు.

విజయకేతనం చూపుతున్న మాంటిస్సోరి విద్యార్థుల, యాజమాన్యం

బ్రైట్ స్కూల్ ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక వినాయక నగర్‌లో బ్రైట్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఇర్ఫాన్ సుహేల్ 590, సాఫీయా 586, హర్షిత 580, మహర్ష 578, హర్షిత 574, సాయిస్వప్న 574 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

ఇర్ఫాన్ సుహేల్ 590 | సాఫియా 586

'పది'లో మోక్షిత్ విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక విన్సెంట్‌ఫెర్రర్ నగర్‌లోని మోక్షిత్ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. సుష్మిత 577, శశాంక్ 574, గోమతి 573, యశ్వంత్‌నాయుడు 566, హారిక 51, మేఘన 558, సాయి హారిక 553, వినీత 548, సాల్మ 544, నజియా 537, కళ్యాణి 536, అస్మావుల్ అస్నా 534, ముష్కన్ 527, హేమశ్రీ 523, సాయి మౌనిక 520, దిలిప్ 519, షిమాసాదియా 517, యమున 508, మౌనిక 507, అఖిల 502 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి తెలిపారు.

నవత పాఠశాల విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక కక్కలపల్లిలోని నవత ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. జి.నారాయణరెడ్డి 582 మార్కులతో టాపర్‌గా నిలిచారు. కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి 579 మార్కులు, సి.మహిత 563, పి.ఆర్.ఫణీంద్ర 547, ఇ.తేజ 539, వై.హారిక 534, సి.మనోజ్ 528, కె.అమూల్య 527, జి.సాయి ప్రసన్న 527, సి.విష్ణువర్ధన్ 527, బి.ప్రదీప్‌కుమార్ 526, జి.మేఘానందు 521, డి.నవదీప్ 513, జి.ప్రణీత్ 506, కె.మనోజ్ 505 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ రంగారెడ్డి, నారాయణరెడ్డి తెలిపారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

నారాయణరెడ్డి 582 | ప్రదీప్‌కుమార్‌రెడ్డి 579 | మహిత 563

శ్రీచైతన్య విద్యార్థికి స్టేట్ టాప్ ర్యాంకు

ప్రజాశక్తి-అనంతపురం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అనంతపురంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన టి.ప్రణతి 598 మార్కులతో స్టేట్ టాప్ ర్యాంకర్‌గా నిలిచినట్లు ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా శ్రీచైతన్య పాఠశాలలకు చెందిన విద్యార్థులు జి.హనీష్, యువ కిషోర్‌రెడ్డి 596, బి.జస్వంత్ 595, టి.చైతన్య జ్ఞాపిక, సి.పురుషోత్తం, జోష్ణ, రెహాన్ 594, ఆర్.సృజన, డి.గుణశేఖర్, వి.అభిరామ్ నివాస్, భాష్యంత్‌రెడ్డి 593, ఆశ్రిత, నందిని, నాగవర్షిని, వేదవతి, హారిక, సద్గుణ వాస్ 592, సాయి మహతి, హమాన్సురెడ్డి, కె.దినేష్, పి.కీర్తన, తన్విక, నవీన్ 590 మార్కులు సాధించినట్లు తెలిపారు. 25 మంది విద్యార్థులు 590కిపైగా మార్కులు సాధించారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీచైతన్య పాఠశాలల్లో 99.6 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ సీమా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఉత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. 2023లో వెలువడిన ఐఐటి జెఇఇ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో కూడా తమ విద్యార్థులు ఫస్ట్ ర్యాంకులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళు, కోఆర్డినేటర్లు, డీన్లు, ఇన్‌ఛార్జిలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి

జిల్లా టాపర్‌గా 'పద్మవాణి' స్కూల్ విద్యార్థిని

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రిలోని పద్మవాణి స్కూల్ విద్యార్థిని గగన పదో తరగతి ఫలితాల్లో 596 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ నాగ పీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యల్లనూరు మండలం బుక్కాపురం గ్రామానికి చెందిన రైతు శంకరనాయుడు కుమార్తె గగన క్రమశిక్షణతో చదివి జిల్లా టాపర్‌గా నిలిచి ఇటు పాఠశాల, అటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. తమ పాఠశాల క్రమశిక్షణ, సరైన విద్యాబోధన చేయడం ద్వారానే జిల్లా టాపర్‌గా రావడానికి కారణమన్నారు. అంతేగాకుండా పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. కాగా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన గగన క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతోనే మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఆమెకు మంచి భవిష్యత్తు ఉందని, మరెన్నో ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. అనంతరం గగనతోపాటు తండ్రి శంకర్‌నాయుడుకు పూల బొకే అందించి అభినందించారు.

జిల్లా టాపర్‌గా నిలిచిన గగన, తండ్రి శంకరనాయుడును అభినందిస్తున్న కరస్పాండెంట్ నాగపీరయ్య

హెచ్‌పిఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం రూరల్ గార్లదిన్నె సమీపంలో ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో సత్తాచాటారు. పాఠశాల చెందిన మేడిపల్లి సాయికుమార్‌రెడ్డి 594 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి తెలిపారు. పాఠశాల చెందిన మనోజ్‌కుమార్‌రెడ్డి 589, మహమ్మద్ రెహాన్ 589, జాహ్నవి 588, నెట్టం రాకేష్ 587, సిరియాల అఫ్రీన్ 586, అభిరామ్ చౌదరి 586, ప్రవీణ్‌కుమార్ 585, హర్షితారెడ్డి 584, జగన్‌కుమార్‌రెడ్డి 584, హర్షవర్ధన్ 584 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న హైదరాబాద్ పబ్లిక్ హైస్కూల్ యాజమాన్యం

ఆఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక కిమ్స్ సవేరా ఆసుపత్రి సమీపంలోని ఆఫ్లాటస్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల కేంద్ర ఈక్షిత సాయి 590 మార్కులతో జిల్లాస్థాయిలో రాణించింది. అలాగే హర్షిత 586 మార్కులు, పల్లవి 579 మార్కులు లోకేశ్వర్‌రెడ్డి 576 సాయి అభినయ రెడ్డి 575 భాను కిరణ్ 574 మార్కులు సాధించారు. అలాగే 550 మార్కులకుపైగా 18 మంది 500 మార్కులకుపైగా 42 మంది సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సొలమాన్ రాజు, డైరెక్టర్లు కృష్ణప్రసాద్, శేషషైనారెడ్డి, నాగలింగారెడ్డి, వైస్ ప్రిన్సిపళ్లు రాఘవ్, సలోమి, సౌజన్య, తదితరులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులను అభినందించారు.

హర్షిత 586

పల్లవి 579

లోకేశ్వర్‌రెడ్డి 576

అభినయ్‌రెడ్డి 575

'పది'లో 'బృహస్పతి' విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాల్లో నగరంలోని సంఘమేష్ నగర్‌లో ఉన్న బృహస్పతి విద్యానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలలో చదివిన సాకే యశశ్రీ 580 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచిందని కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించడం తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. వై.వైష్ణవి 555, డి.తపస్య 545, డి.కె తబసున్ 541 మార్కులు సాదించనట్లు తెలిపారు. ఐదుగురు విద్యార్థులు 550పైన, 10 మంది విద్యార్థులు 500పైన, 15 మంది విద్యార్థులు 450 మార్కులపైన మార్కులు సాధించినట్లు తెలిపారు. మిగిలిన విద్యార్థులు 400 మార్కులపైన ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు

విద్యార్థులను అభినందిస్తున్న బృహస్పతి విద్యానికేతన్ కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తా

శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ

ప్రజాశక్తి-హిందూపురం

తాను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ అన్నారు. హిందూపురం అభివృద్ధి తన అజెండాగా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వామీజీ మాట్లాడుతు నెల రోజులుగా తాను అభ్యర్థిత్వం ఖరారు కోసం ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. అయితే ఎలాంటి సంప్రదింపులు లేవని, ప్రస్తుతం తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని చెప్పడంతో సంప్రదింపులు ప్రారంభమయ్యాయని అన్నారు. తాను ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గే ప్రశ్నే లేదన్నారు. తనకు ఎంపీ టికెట్ కేటాయిస్తే ముస్లిం సామాజిక వర్గం నుండి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పారన్నారు. కేవలం అదొక కారణంతో చంద్రబాబు తనకు ఎంపీ టికెట్ రాకుండా అడ్డుపడ్డారని స్వామీజీ ఆరోపించారు. అయితే తాను ముస్లిం సామాజిక వర్గానికి వ్యతిరేకం కానే కాదని తెలిపారు. ఇటీవల తాను నిర్వహించిన జాబ్ మేళాలో 180 ముస్లీం అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. బిజెపి మాట ఇస్తే తప్పు వచ్చు కానీ పరిపూర్ణానంద స్వామి మాట ఇస్తే కడదాకా కట్టుబడి ఉంటాడని అన్నారు. తాను తన తల్లి కోరిక మేరకు హిందూపురం నుండి బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. ఫ్యాన్ కు ఓటేస్తే బెంగళూరులో తిరుగుతుందని, సైకిల్ కు ఓటేస్తే హైదరాబాదులో తిరుగుతుందని, తనకు ఓటేస్తే హిందూపురంలోనే ఉంటుందని స్వామీజీ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన దేవాలయాలను దర్శించిన అనంతరం హిందూపురం అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పరిపూర్ణానంద స్వామీజీ స్పష్టం చేశారు.

నాలుగో రోజు ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి-హిందూపురం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగ రోజు సోమవారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. జి వెంకటేష్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ తరపున 1 సెట్ నామినేషన్, జి లోకేంద్రనాథ్, సుమలత, వి అనిల్ కుమార్ స్వతంత్ర అభ్యర్థులుగా, ఎం శ్రీరాములు బహుజన సమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేసినట్లు తెలిపారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తలుపుల

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుళు శాంతమ్మ, మక్బూల్‌కు మద్దతుగా ఎంపీపీ ఎస్ఎండి రఫీ నాయక్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేపమాని పేట చదలవాండ్లపల్లి పెద్దపల్లి పంచాయతీలలో ఉపాధి హామీ కూలీలను 300 మందిని వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల పరిధిలోను శెట్టిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 15 మంది వాలంటీర్లు సోమవారం తమ రాజీనామ పత్రాలను ఎంపిడిఒ రాంకుమార్‌కు అందజేశారు. టిడిపి వాలంటీర్ వ్యవస్థ మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతోందని వారు విమర్శించారు. అందుకే తాము మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని తెలిపారు.

కదిరిలో

కదిరి అర్బన్ : వాలంటరీ వ్యవస్థపై చేస్తున్న ఆరోపణలకు నిరసనగా మున్సిపల్ పరిధిలోని 1,2,9,17, 18,21,22,25,36 వార్డుల వాలంటీర్లు ముకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు వారు సోమవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్‌కు రాజీనామా పత్రాలు అందజేశారు.

కొత్తచెరువులో..

కొత్తచెరువు : మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని వాలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సిద్ధారెడ్డికి తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

మూడు నామినేషన్లు దాఖలు

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి అసెంబ్లీ నియోజక వర్గానికి ఇరువురు ఎమ్మెల్యే అభ్యర్థులుగా, ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు సోమవారం దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో భాగ్యరేఖ తెలిపారు. బహుజన సమాజ్‌వాడీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అంపావతి గోవిందు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా అవుకు రఘునాథరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఓడిసి మండలం నాయనా కోటకు చెందిన కరం సాయి బాలాజీ నాయక్, జై భారత్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా ఆయన ఆర్డీవో కార్యాలయం వద్దకు నిరాడంబరంగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

దాడి ఘటనలో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి రూరల్ మండలం, చెవిటి తండాకు చెందిన యుగంధర్ నాయక్ స్థలం విషయంలో రమేష్ నాయక్, తానే భాయ్‌పై దాడి చేసిన కేసులో నిందితుడికి కదిరి జెఎఫ్‌సిఎం కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో విచారణ జరిపిన కోర్టు నిందితుడు యుగంధర్ నాయక్ నేరం చేసినట్లుగా నిర్ధారించింది. ఈ మేరకు ఒక సంవత్సరం జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించింది. ప్రాసిక్యూషన్ తరపున లక్ష్మీ సాయి రామకృష్ణ వాదనలు వినిపించారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి : వైసిపి

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాబోయే ఎన్నికలలో సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ తనయుడు అఖిల్ ప్రజలను కోరారు. మక్బూల్ కు మద్దతుగా ఆయన తనయుడు అఖిల్ అహ్మద్ సోమవారం కదిరి పట్టణం 34వ వార్డులో బొబ్బిలి రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంతో పాటు కదిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుఉజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు షాను, నాసిర్, మురళి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు రాము, ఈశ్వరయ్య, రమణ, పవన్, చంద్ర బాబా, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణం, రూరల్ మండల వ్యాప్తంగా ఉన్న పలు కార్పొరేట్, ప్రవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి మందోస్తు అడ్మిషన్లు చేసుకుంటున్నాయని అలాంటి విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలితో పాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక ఎంఇఒ గంగప్పకు వినతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు తరుణ్, నరసింహమూర్తి, జస్వంత్, వేణు, పవన్, వరుణ్, ఉదయ్, కార్తీక్, చిరంజీవి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఫీజులతో సంబంధం లేకుండా హాల్ టికెట్ లు ఇవ్వాలి

కళాశాల ఫీజులతో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించిన డిగ్రీ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. ఎస్.కె యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో మంగళవారం నుంచి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయన్నారు. అయితే కొన్ని కళాశాలల వారు ఫీజులు చెల్లించ లేదని, ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధిస్తున్నారన్నారు. ఆలాంటి కళాశాలలపై యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా డిగ్రీ విద్యార్థుల పరీక్ష సమయానికి కనుగుణంగా ఆర్‌టిసి బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, జస్వంత్, బాబా ఫక్రుద్దీన్, అభిషేక్, సాయి, నరసింహ, కిరణ్, అజయ్, కేతేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

24న సత్యసాయిబాబా ఆరాధన ఉత్సవాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సత్య సాయి బాబా ఆరాధన ఉత్సవాలు పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయంలో ఈనెల 24 న ఘనంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేరళ రాష్ట్ర గవర్నర్ హరీఫ్ మహమ్మద్ ఖాన్ హాజరవుతున్నట్లు వివరించారు. ఈ వేడుకలకు పరిసర గ్రామాల ప్రజలు హాజరుకావాలని వారు కోరారు.

వైసిపిలో చేరిన జనసేన కుటుంబాలు

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

కొత్త చెరువు పట్టణానికి చెందిన 63 జనసేన కుటుంబాలు పుట్టపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి శాసనసభ్యులు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరాయి. జనసేన మండల ఉపాధ్యక్షులు తుమ్మలంచ, చరణ్, నిజాం వలి, మండల కార్యదర్శి బాలు, నరసింహ, చరణ్, బాలు, గౌతమ, సాయి, నిరంజన్, రాజు, భరత్, శివ, గోపి, శశాంక్, షౌకత్, ముష్కిన్ తదితరులు వైసీపీలో చేరారు. వైసిపి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి శ్రీధర్ రెడ్డి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు భాగంలో వైద్య, ఆరోగ్య శాఖ వారిచే ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ఈబి.దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉందన్నారు. ప్రజలు కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సాధ్యమైనంత వరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలన్నారు. పలుచని కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలన్నారు. మిట్ట మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్యలో ఎండలో తిరగకుండా ఉండాలని తెలిపారు. నీటిని ఎక్కువగా తాగాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి అందేలా చూడాలన్నారు. బాధితుడిని సాధ్యమైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. సాధారణంగా మార్చి నుండి జూన్ మధ్యకాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని కొన్నిసార్లు జూలై నెలలో ప్రభావం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్‌రావు, మలేరియా నివారణ అధికారి ఓబులు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, డిప్యూటీ డెమో త్యాగరాజు గంగాధర్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి, కమలాకర్ రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి డా॥ఈబి దేవి

దుష్టపాలనకు చరమగీతం పాడుదాం : టిడిపి

ప్రజాశక్తి బుక్కపట్నం

రాష్ట్రంలో దుష్ట పాలనకు చరమగీతం పాడి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకుందామని నియోజకవర్గ అబ్జర్వర్ డివిఎన్ మూర్తి, కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ దుర్మార్గపు పాలనకు అంతం పలుకుదామని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని ఎన్నుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనసేన అబ్దుల్లా లాయర్ హరికృష్ణ, వెంకట్రాముడు, చెన్నప్ప, జ్యోతి ప్రసాద్, పూల శివప్రసాద్, గోపాలపురం గంగాధర్ సాకే యశోద, లావణ్య గౌడ్,సతీష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

అనంతపురం : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు కొనసాగుతోంది. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పాటించేలా చర్యలు చేపట్టారు. జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన నామినేషన్లు దాఖలు చేసే కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తును స్వయంగా పర్యవేక్షిస్తున్న సిఐలు, డిఎస్పీలు, అదనపు ఎస్పీలు చేపట్టాల్సిన విధులుపై బందోబస్తు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

బిఎస్-6 టెక్నాలజీపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం రీజియన్‌లో అశోక్ లేలాండ్ కంపెనీ వారు బిఎస్-6 టెక్నాలజీపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సుమంత్, శ్రీ సత్య సాయిజిల్లా మధుసూదన్, మోహన్ కుమార్, కంపెనీ తరుపున వడివేలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిస్-6 బస్సుపై ప్రాక్టికల్ డెమోను చూపించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
మంగళవారం 23 ఏప్రిల్ 2024

పది ఫలితాల్లో హరీష్ స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - కదిరి టౌన్

సోమవారం విడుదలైన పది ఫలితాలలో కదిరి రూరల్ పరిధిలోని ఎరుకులవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ యం.యస్. కిరణ్ మాట్లాడుతూ కె. మైథిలి 592, యస్. సఫిరా అంజూమ్ 590, యస్. గీతికా నాగసాయి 586, పి. విశాల్ రెడ్డి 586, యస్.యఫ్. తౌహీద్ 581, యస్.యం.డి. ఫాజిల్ 580 మార్కులు సాధించినట్లు వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తమ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా హరీష్ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అని అన్నారు. మొత్తం 51 మంది విద్యార్థులకు గాను తెలుగులో ఇరువురు విద్యార్థులు, మ్యాథ్స్ లో 19 మంది విద్యార్థులు, సైన్స్ ఒకరు, సోషియల్‌లో ఐదుగురు విద్యార్థులు వందకు వంద మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

కేజీబీవీ టాపర్‌గా నిశ్చిత

ప్రజాశక్తి - నల్లచెరువు

పది ఫలితాల్లో మండలంలో కస్తూరిబా పాఠశాల పరిధిలో నిశ్చిత అనే విద్యార్థిని టాపర్‌గా నిలిచిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శిరీష తెలిపారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థుల్లో ఆటో డ్రైవర్ కూతురు నిశ్చిత 600 మార్కులకు 542 మార్కులు సాధించిందన్నారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదయిందన్నారు.
మండల పరిధిలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరిధిలో మొత్తం 288 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇందులో 282 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ తిరుపాల్ నాయక్ తెలిపారు.

'షిర్డీ సాయి' విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి పట్టణ పరిధిలోని షిర్డీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సోమవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో విజయ డంకా మోగించారు. ఈ మేరకు కరస్పాండెంట్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆరువందల మార్కులకు గాను ఎస్ఎండి యూసుఫ్ 586, కీర్తన్ 578, కౌశిక్ 569, రేవంత్ సాయి 568, కెవి నాగశ్రీ 565, రామ్ చరణ్ 564, హరీష్ 558, హాశ్విత 556, లిఖిత్ 544, సిద్ధార్థ 528, సాదియా 516, రాజేష్ 510, నక్షత్ర 507, జ్ఞాన దీపిక 506, నిఖిల్ 501, అలీ భాష 495, మార్కులు సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మంచి ఫలితాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా షిర్డీసాయి పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇందుకు నిదర్శనం నేడు వెలువడిన ఫలితాలే అని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

మంగళకర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత నమోదయింది. 14 మంది విద్యార్థులు 90శాతం మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. పి. లిఖితకు 584, ఆర్ దర్శిని 583 ,ఎల్ రమ్య 580, తేజస్విని 571, చేతన్ సాయి 564, పి నాగలక్ష్మి 563 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ సురేష్ కుమార్, సంస్థ ప్రతినిధి ఆర్య ప్రకాష్, ఏవో జై చంద్రారెడ్డి, హెచ్ఎం బిందుజ అభినందించారు.

సత్తాచాటిన యశోద పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ పథ్వీరాజ్, ప్రిన్సిపల్ అనూప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రులను, విద్యార్థులను ఆహ్వానించి విజయోత్సవ సభను నిర్వహించారు. పాఠశాలలో 129 మందిలో 580 మార్కులకు పైగా 9మంది, 540 మార్కులకు పైగా 51 మంది విద్యార్థులు సాధించారన్నారు. 129 మంది పరీక్షలు రాయగా అందులో 128 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ప్రతిభా విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున, డైరెక్టర్, ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

S.JOSHNAVI (594/600) | N.RAM KARTHIK (592/600) | J.GOPIKA (588/600) | S.K.SHAMREEN (588/600) | C.MAHITHA (586/600)

'బ్లూమూన్' ప్రభంజనం

ప్రజాశక్తి - కదిరి టౌన్

సోమవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో బ్లూ మూన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వంద శాతం ఫలితాలు సాధించిన ఏకైక విద్యా సంస్థ బ్లూమూన్ విద్యా సంస్థ నిలిచిందని ఆ పాఠశాల చైర్మన్ మంచి శివశంకర్ పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన జోష్ణవి 594, రామ్ కార్తీక్ 592, ఎస్.కె షమ్రిన్ 588, గోపిక 588, మహిత 586, చర్వి 582, జాహ్నవి 582, వరుణ్ సందేశ్ 582, చరితా రెడ్డి581, హాసని 581, మదుల 581, ఈ .జాహ్నవి 581, సోమశేఖర్ 581, నందకిషోర్ 580 మార్కులతో అత్యుత్తమంగా రాణించినట్లు తెలిపారు. 115 మంది విద్యార్థులలో 580 పైగా 15 మంది విద్యార్థులు, 550 మార్కులు పైగా 45 మంది, 500 మార్కులకు పైగా 81 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ తెలిపారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విజయ కేతనం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మండల, పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పురపాలక సంఘ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలు, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయదుందుభి మోగించారని ఎంఇఒలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. మొత్తం 21 పాఠశాలలో అధిక మార్కులు వచ్చాయన్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో 9 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కాకతీయ విద్యా నికేతన్ లో వై. నిత్యశ్రీ 594 మార్కులు సాధించారన్నారు. ప్రియదర్శిని పాఠశాల విద్యార్థినిఎస్. దీక్షిత 594 మార్కులు సాధించినట్లు చెప్పారు. ధర్మవరం మండలంలోని గ్రేడ్ 42 పాఠశాలలకు గాను 87.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

'శారద' విద్యార్థి సత్తా

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాలకు చెందిన కుటాల రెడ్డెమ్మ పదో తరగతి ఫలితాల్లో 569 మార్కులు సాధించింది. విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనపర్చడంతో రెడ్డమ్మ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థికి అభినందనలు తెలిపారు.

'నారాయణ' ప్రభంజనం

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కదిరి పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపల్ సర్ఫరాజ్‌ఖాన్ తెలిపారు. అందులో కే. షర్మిల రెడ్డి 596, సన తనీమ్ 591, నిహారి 589, మల్లికా 588, రసాగాన్ రెడ్డి 587, సభ తబసుమ్ 586, గౌతమ్ నాయక్ 586, సఫాన్ బేగ్ 586, శ్రావ్య 585, వసుంధర 585, తుమ్మల షేక్ అఫీయా 584, శ్రీకర్ సాయి 582, జస్మిక చౌదరి 582, జోషిత 579, అరుష్ 579 మార్కులతో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు చెప్పారు. పాఠశాలలో మొత్తం 127 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 500 మార్కులు పైగా 108 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తో పాటు ఏజిఎం రమేష్, అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, కోఆర్డినేటర్ హరిత, నీయామత్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఆల్ అమీన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని ఆ పాఠశాల కరస్పాండెంట్ రియాజ్ పేర్కొన్నారు. సోమవారం వెలువడిన పది ఫలితాలలో పాఠశాలలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వీరిలో సమీర సభ 540, తోయ్యబా 528 మార్కులు సాధించరన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్ఎం న్యామతున్నీసా, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎల్ఆర్‌జి అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

మండల పరిదిలోని కిరికెర ఎల్ఆర్‌జి విద్యాలయ విద్యార్థులు పది ఫలితాల్లో ఆల్ టైం రికార్డు సృష్టించినట్లు పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవరెడ్డిలు తెలిపారు. పాఠశాల స్థాపించినప్పటి నుంచి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. ఈఏడాది ఫలితాల్లో దీక్షిత 593, గౌతమి 590, ఆలీయా అన్జుం 588, నవ్య 585, యశ్వన్తి 583, నదీం 583, దేవరకొండ హంసిక 582, జైబా తస్నీం 580, సాయి సంపద 580 సాధించారన్నారు. 143 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 142 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుందరంతోపాటు హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవ్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాణించిన ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

పదో తరగతి పరీక్షల్లో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. రెయిన్‌బో పాఠశాల లో32 మందిలో 29 మంది విద్యార్థులు మొదటి స్థానంలోఉత్తీర్ణులైనట్లు కరస్పాండెంట్ జయసింహారెడ్డి తెలిపారు. మేఘనాథ్ రెడ్డి 593, హర్షవర్ధన్ రెడ్డి 587, లతీక 579 మార్కులు సాధించారన్నారు. వశిష్ట ఇంగ్లీష్ పాఠశాలలో 67 మంది విద్యార్థులు హాజరు కాగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పిట్టాశివశంకర్ రెడ్డి తెలిపారు. వీరిలో కే మౌనిష 589, నమాజ్ ఖాన్ 580, మంజునాథ్ 578 మార్కులు సాధించినట్లు తెలిపారు. శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో 88 మంది గాను 85 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ మస్తాన్ తెలిపారు. వీరిలో వినయ్ కుమార్ రెడ్డి 587, తబ్రేజ్ 586 దివ్యశ్రీ583, జావీయ 581 మార్కులు సాధించారన్నారు. విజ్ఞాన్ పాఠశాలలో 61 మంది గాను 60మంది ఉత్తీర్ణతసాధించినట్లు కస్పాండెంట్ ఏం ఫక్రుద్దీన్ తెలిపారు.

మండల టాపర్‌గా ఏపీ ఆర్ఎస్ ఎక్సలెన్స్ విద్యార్థి

ప్రజాశక్తి - పరిగి

పది ఫలితాలలో పరిగి మండలం ఏపీ ఆర్ఎస్ ఎక్సలెన్సు విద్యార్థి మహేష్ బాబు 596 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. అదే విధంగా యశ్వంత్ 593, మంజునాథ్ 590 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అదేవిధంగా పైడేటి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి హర్షిత్ 584 మార్కులతో నిలవగా శ్రీరంగరాజు పల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థి చరిస్మా 573 మార్కులతో సాధించింది. జడ్పీహెచ్ఎస్ మోద విద్యార్థి శ్రేయస్ 566 మార్కులు సాధించారు. కేజీబీవీ విద్యార్థి అక్షిత 560 ఉత్తమ మార్కులు సాధించగా, పరిగి మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల విద్యార్థిని 543 మార్కులు సాధించింది. అమర్ విద్యా మందిర్ విద్యార్థిని భవ్య లక్ష్మి 584 మార్కులతో సత్తా చాటినట్లు ఎంఇఒ లక్ష్మీదేవి వెల్లడించారు.

సాధన విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కదిరి టౌన్

సోమవారం విడుదలైన పది ఫలితాలలో పట్టణంలోని సాధన స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. సాధన స్కూల్లో చదివిన విద్యార్థి బి యోజన 595 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ గౌస్ పీర్, ప్రిన్సిపల్ సాదిక్ భాషా తెలిపారు. 18 మంది విద్యార్థులు 550 పైన సాధించారన్నారు. వి చరిస్మిత, పి సునంద 588, పి ప్రసున 586, హుజైఫ్ 582, ఉమ్మే సారియా 578, ఆర్ లేఖన 574,జ్ఞాన కీర్తి 573, సంతోష్ రెడ్డి 571,రేహ అంజుం 571 మార్కులు సాధించారన్నారు. 500 మార్కులకు పైన 40 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ప్రిన్సిపల్ సాదిక్ భాషా మాట్లాడుతూ 58 విద్యార్థులు పరీక్ష రాయగా 550 పైన 18 మంది విద్యార్థులు 40 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

B. YOJANA (595/600) | V. CHARISHMA (589/600) | P. SUNANDA (586/600)

Athika Khanam | Nikhil Gowd | Greeshma | S Arfa Kousar

'పాంచజన్య' ప్రభంజనం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో ప్రభజనం సృష్టించినట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. పదిఫలితాలపై ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణీత సాధించామన్నారు. తికా ఖానం 579, నిఖిల్ గౌడ్ 578, గ్రీష్మ 574, అర్ఫా కౌసర్ 572, కృష్ణ కౌశిక్ 571, మహిత 570, గౌతమి 569, తకీయ 568 మార్కులు సాధించారన్నారు. 23 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారన్నారు. 50 శాతం మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యక్షులు శ్రీనివాసులు, సెక్రేటరీ నందకుమార్, ప్రిన్సిపల్ గాయిత్రి, ఎఒ భాస్కర్, పాఠశాల సుపరిటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్, శశికళతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

'పురం'లో 83 శాతం ఉత్తీర్ణత

హిందూపురం : ప్రభుత్వ పురపాలక, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో పది ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదయింది. పురపాలక సంఘంలో నాలుగు పాఠశాలల్లో అజీజియా ఉర్దూ పాఠశాల 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. నేతాజి పాఠశాలలో 46 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది. చరిత్ర కలిగిన ఎంజిఎం పాఠశాలలో 51 శాతం ఉత్తీర్ణీత సాధించింది. పద్మశ్రీ కల్లూరు సుబ్బరావు ఓరియంటల్ స్కూల్ 50 శాతం ఫలితాలు సాధించింది. వమొత్తం 2828 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 2353 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి మండల స్థాయిలో 83 శాతం ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు.

వాల్మీకి విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతి ఏటా వాల్మీకి విద్యాసంస్థల విద్యార్థులు విజయఢంకా మోగిస్తున్నారు. సోమవారం విడుదలైన పది ఫలితాలలో టి. భరద్వాజ్ 592, ఎస్ తస్మియా 591, పీఎం నజీబ్ 591, దేదీప్య 591, ప్రణతి 590 మార్కులు సాధించారు. 580 మార్కులకు పైగా 27 మంది విద్యార్థులు, 550 పైగా 127 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను డైరెక్టర్లు అభినందనలు తెలిపారు.

బీఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని సంజయ్ నగర్లో గల బిఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుభి మ్రోగించారని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. పాఠశాలలో 212మంది పరీక్షలు రాయగా అందులో 175 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. కే. హరిణి 590, ఎస్. మధురిమ 590, డి. స్పందన 587, కే. కుందన 586 మార్కులతో ప్రతిభ కనపర్చారన్నారు.

జైన్ స్కూల్ విద్యార్థుల జయభేరి

ప్రజాశక్తి - కదిరి టౌన్

పదవ తరగతి ఫలితాలలో కదిరి పట్టణం బేరుపల్లి వద్ద ఉన్న జైన్ స్కూల్ విద్యార్థులు జయభేరి మోగించారు. జైన్ స్కూల్ లో 36 మంది విద్యార్థులకు 36 మంది జయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపల్ జయగుప్త తెలిపారు. ఇందులో 30 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. కుమారి సాయి గీతికా 586 మార్కులు సాధించగా, తస్లీమా 585 మార్కులు సాధించిందన్నారు. తమ పాఠశాలలో క్రమ శిక్షణతో కూడిన ఉత్తమ బోధనతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు ఇంతటి ఘన విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఈ విజయం పట్ల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.